ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'
www.indraprabha.com
వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 73864 93385
email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక
ఇంద్రప్రభ
నిజం మా ఆయుధం

## విలేకరులు కావలెను

**ఇంద్రప్రభ** దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385

: Published at karimnagar, Circulated in: Telangana    బుధవారం 20-05-2026 సంపుటి : 15, సంచిక :326    పేజీలు. 8, వెల రూ. 3

# రైతుల పాలిట శాపంగా కేంద్ర విధానాలు..

## మంత్రి తుమ్మల



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయవిధానాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. అన్నదాతలకు పూర్తి స్థాయి రక్షణను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు. రైతులకు గిట్టుబాటు ధర, మార్కెట్ భరోసా, దిగుమతుల నుంచి రక్షణ, ఉత్పత్తి వ్యయాల నియంత్రణ వంటి అంశాల్లో కేంద్రం సమగ్ర దృష్టితో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి కేంద్ర మంత్రులు పదేపదే "కేంద్రమే ధాన్యం సేకరిస్తోంది. అందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్రమే భరిస్తోంది." అంటూ ప్రచారం చేయడం వాస్తవ పరిస్థితులను వక్రీకరించడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు.రైతుల సమస్యలను ఒక్క వరి ధాన్యానికి మాత్రమే పరిమితం చేయడం సరైంది కాదని, తెలంగాణలో వరితోపాటు మొక్కజొన్న, జొన్న, కందులు, పెసలు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, పత్తి, ఆయిల్పామ్ వంటి అనేక పంటలు విస్తృతంగా సాగవుతున్నాయని తెలిపారు. వరి ధాన్యం విషయంలో ఎఫిసిఐ పూర్తి పంట దిగుబడిని కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. కేంద్రం వరి ధాన్యానికి క్వింటాకు రూ. 2,300మద్దతు ధర ప్రకటించినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం అదనంగా క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రులు ఎందుకు గుర్తించడంలేదని ప్రశ్నించారు. రైతు ఆదాయాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని బిజెపి ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. రైతులకు నిజమైన భరోసా కల్పిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు.కేంద్రం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్న పెసలు, కందులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు వంటి పంటలపై 25శాతం పరిమితి విధించడం వల్ల మిగిలిన పంటను రైతులు ఎక్కడ విక్రయించాలనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని బిజెపి నేతలను డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా తెలంగాణలో విస్తృతంగా సాగు చేస్తున్న మొక్కజొన్న, జొన్న పంటలను కేంద్ర ప్రభుత్వం ధర మద్దతు పథకం పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదో స్పష్టం చేయాలని కోరారు. ఇది రైతుల పట్ల నిరక్ష ?య ధోరణికి నిదర్శనమని, ఈ రెండు పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఆ ధరకు ప్రభుత్వ కొనుగోలు హామీ లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకాల ప్రభావంఅదేవిధంగా.. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న కనీస మద్దతు ధరలు స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2 ం 50 శాతం సూత్రాన్ని అనుసరిస్తున్నాయా అన్న విషయంలో రైతులకు స్పష్టత ఇవ్వాలని మంత్రి తుమ్మల డిమాండ్ చేశారు. గడిచిన అయిదేళ్లలో ఎరువులు, డీజిల్, విత్తనాలు, కూలీల ఖర్చులు భారీగా పెరిగినా అదే స్థాయిలో మద్దతు ధరలు పెరగలేదన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాల కారణంగా దిగుమతి సుంకాలు తగ్గితే అక్కడి నుంచి తక్కువ ధరలకు వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలకు దేశీయ మార్కెట్లో గిట్టుబాటు ధరలు రాక తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు.పత్తి, ఆయిల్ పామ్ రైతుల నష్టాలుగత సీజన్ లో దేశీయ పత్తి ధర క్వింటాల్ కు 1000 నుండి 1500 తగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయిల్పామ్ పై దిగుమతి సుంకాలు తగ్గించడంతో దేశీయ ఉత్పత్తిదారులకు ధరలు పడిపోతు న్నాయని, దీంతో ఆయిల్పామ్ రైతులు పెట్టు బడులు కూడా తిరిగి పొందలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఎరువుల విషయంలో కేంద్ర విధానం అసమతుల్యతను ప్రోత్స హిస్తోందని మంత్రి విమర్శించారు. యూరియాను మాత్రమే అధిక సబ్సిడీతో అందించడంతో రైతులు ఇతర సమతుల ఎరువుల వినియోగాన్ని తగ్గించి యూరియాపైనే ఆధారపడుతున్నారని తెలిపారు.

## సోమవారం భక్తుల రద్దీతో కళకళలాడిన శ్రీ భీమేశ్వర ఆలయం

### - బద్ది పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక బోనాలు



వేములవాడ, మే 19, ఇంద్రప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి టెంపుల్ లో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొంది. తెలంగాణ నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం వేములవాడలోని శ్రీ బద్దీ పోచమ్మ అమ్మవారి టెంపుల్ వద్ద భక్తులు బోనాలు, కల్లు--బెల్లం, శాఖ పట్నాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, శాంతి కలగాలని ప్రార్థించారు. "కోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న--భీమన్న" అనే విశ్వాసంతో భక్తులు తరతరాలుగా వేములవాడకు వచ్చి మొక్కులు చెల్లిస్తున్నారు. కాళేశ్వరం, సమ్మక్క--సారలమ్మ జాతర, తిరుమల తిరుపతి, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, సంతానప్రాప్తి, నూతన దంపతుల శుభజీవితం, కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు, రుద్రాభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, చండీ హోమాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు కూడా సమర్పిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆలయ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ప్రాధాన్యతవేములవాడలో భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారు గ్రామదేవతగా భక్తులచే పూజలందుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయని, దుష్టశక్తులు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ముఖ్యంగా ఆషాఢ మాసంలో బోనాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తారు. కల్లు--బెల్లం సమర్పించడం అమ్మవారికి ప్రీతికరమైన మొక్కుగా భావిస్తారు. గ్రామ ప్రజల రక్షకదేవతగా అమ్మవారు ప్రసిద్ధి చెందారు.

## సామాజిక అవగాహన కార్యక్రమానికి

### ముఖ్యఅతిథిగా సిఐ కె లక్ష్మినారాయణ



ఇంద్రప్రభ న్యూస్18 జగిత్యాల జిల్లా మేడిపల్లి ఉమ్మడి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం రత్నాలపల్లి గ్రామంలో మేడిపల్లి పోలీస్ వారు ఏర్పాటు చేసిన సామాజిక అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సీఐ కె.లక్ష్మీనారాయణ పాల్గొని ప్రజలను ఉద్దేశించి సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు, కానిస్టేబుల్ నాగరాజు, రాజలింగంపేట గ్రామ సర్పంచ్ చారి, ఉపసర్పంచ్ రాజు, నీరటి మల్లేశం, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో కోతులకు అరటిపండ్ల పంపిణీ



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 తీవ్ర ఎండల కారణంగా అడవులు, గ్రామ పరిసర ప్రాంతాల్లో ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న కోతులకు మానవతా దృక్పథంతో బంగారు దీపక్ అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ మాట్లాడుతూ, వేసవి కాలంలో నీరు మరియు ఆహారం లేక అడవి జంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మనుషులందరూ మూగజీవాల పట్ల దయ, కరుణ చూపించాలని, వీలైనంత వరకు నీరు మరియు ఆహారం అందించాలని కోరారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

## ధాన్యం తరలింపు.. అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలి

## ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సరిపడా సమకూర్చాలి

### ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మే -19, ఇంద్రప్రభ : కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు.. రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమాకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# అన్నప్రసాద వితరణ సేవ లో రాయికల్ మహిళలు



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 రాయికల్ పట్టణానికి చెందిన మహిళా గ్రూప్ సభ్యులైన పన్నెండు మంది మహిళలు తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి సేవకార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వేంకటేశ్వర స్వామి సేవా కార్యక్రమాల్లో భాగంగా అధిక జ్యేష్ట మాసము సందర్భంగా తిరుమల కు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవలో రాయికల్ కు చెందిన గడ్డల లావణ్య, చెరుకు పల్లవి, దాసరి ఉమారాణి, కృపాలి ,జక్కాపురి సౌజన్య ,ఎలిగేటి స్రవంతి, పద్మ సరిత ,సంధ్య, సునీత, రమాదేవి పునుగోటి ఉమ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల క్షేత్రం నందు స్వామి వారి అనుగ్రహంతో తమకు సేవా కార్యక్రమాలు చేసే అవకాశం వచ్చిందని వారన్నారు .అన్నం పరబ్రహ్మ స్వరూపం అని తెలిపారు సనాతన హైందవ ధర్మం సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకునే అవకాశం లభించిందని వారు ఆనందంగా వివరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అరుదైన అవకాశం

## విమానయాన విజ్ఞాన యాత్రతో గ్రామీణ విద్యార్థుల్లో కొత్త ఆశలు



ఇంద్రప్రభ న్యూస్ మే 18 జగిత్యాల జిల్లా మేడిపల్లి ' గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రపంచ స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు విమాన ప్రయాణంతో కూడిన విజ్ఞాన యాత్రను ఏర్పాటు చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారి ఆలోచనలకు అనుగుణంగా "పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్య -- ప్రతి బిడ్డకు నాణ్యమైన భవిష్యత్" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కూడా పెద్ద కలలు కనడానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు చేపూరి నాగరాజు, బొంగోని రాజాగౌడ్, తేలు నరేష్, శేరు నగేష్ మరియు వెల్మ నవీన్ రెడ్డి (మన ఊరి ఫౌండేషన్ - వల్లంపల్లి ) గార్ల ఆర్థిక సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపికైన 10 మంది స్కూల్ టాపర్లకు విమాన ప్రయాణం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను రేపు ఉదయం హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం నుండి తిరువనంతపురం కు తీసుకెళ్లనున్నారు. అక్కడ ×అఒఖుఅ ాజూఖఎవ =వంఖుతీష్ట్ర ాతీస్త్రుఅఅయ్ఆశీఅ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించే లైవ్ రాకెట్ లాంచింగ్ వీక్షణతో పాటు పలు విజ్ఞాన కేంద్రాలను సందర్శించే అవకాశాన్ని కల్పిస్తున్నారు. అంతరిక్ష పరిశోధనలు, శాస్త్రీయ ఆవిష్కరణలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ విజ్ఞాన యాత్ర గ్రామీణ విద్యార్థులకు జీవితంలో మరపురాని అనుభూతిని అందించడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి, మండల కాంగ్రెస్ నాయకులకు మరియు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్యుమరేటర్ ను సన్మానించిన అందె విజయ్

### అమల దంపతులు...



ఇంద్రప్రభ చేర్యాల మే 19:భారత జనాభా గణన 2026-27 లో భాగంగా ఎన్యుమరేటర్ గా 7 వ,వార్డు లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగాచారి ని ఉపాధ్యాయులు అమల విజయ్ దంపతులు తమ స్వగృహం (రాజీవ్ నగర్ )లో సన్మానించి చిరు బహుమానాన్ని అందించారు. తీవ్ర ఎండ వేడిని సైతం లెక్కచేయకుండా జనాభా లెక్కలు,ఎన్నిక విధులు,సర్వేలు లాంటివి అంకిత భావంతో,పారదర్శకంగా పని చేసేది కేవలం ఉపాధ్యాయులే అని ఈ చిరు సన్మానం ఉద్యోగులందరికీ అంకితం అని అన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం

ఇంద్ర ప్రభ రాయికల్ మే19 మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని ఘనంగా సన్మానించిన జగిత్యాల జిల్లా మున్నూరు సంగం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ డాక్టర్ జె ఎన్ వెంకట్ బాదినేని రాజేందర్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ ఓంకార్ నవీన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మెట్పల్లి మాజీ కౌన్సిలర్ అనిల్ గురజాల రాజారెడ్డి మాజీ యంపిపి కోల రాజేందర్ ఆకుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ శేఖర్ మున్నూరు కాపు జగిత్యాల నాయకులు పాల్గొన్నారు



# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

## విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

## ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల కింద

## నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు



రాజన్న సిరిసిల్ల, మే -19, ఇంద్రప్రభ నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి :

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)


## పి. చంద్రయ్య :



మంచిర్యాల మే 19, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇండ్రప్రభ న్యూస్ ) : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, షెట్ పల్లి, కుందారం, గంగిపల్లి గ్రామపంచాయతీలను పర్యటించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. టేకుమట్లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ సమయానికి నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ఆ దిశగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. షెట్‌పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు కుందారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక మహిళ తన భర్త మరణించడంతో ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు బ్యాంక్ ఖాతాలో నిలిచిపోయాయని, ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి బాపు లను ఆదేశించారు. గంగిపల్లి గ్రామపంచాయతీని సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు. చేశారుఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి, ఏపీఎం సంతోష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు సంబంధితజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డెక్కిన రైతులు వరి ధాన్యం బస్తాలకు నిప్పు

### 45 రోజులైనా కొనుగోలు లేదంటూ రాజపేట రైతుల ఆందోళన



వనపర్తి మే 20 ఇంద్రప్రభ వనపర్తి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ఆలస్యంపై రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉండగా, రైతులు కొనుగోలు కేంద్రాలు మరియు మార్కెట్ యార్డుల వద్ద తమ ధాన్యం విక్రయానికి ఎదురుచూస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వనపర్తి మండలంలోని రాజపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. వనపర్తి--కొత్తకోట ప్రధాన రోడ్డుపై వరి ధాన్యం బస్తాలను తీసుకువచ్చి రోడ్డుకు అడ్డంగా వేసి నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 45 రోజులు గడిచినా ఒక్క బస్తా కూడా తూకం వేయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఖాళీ బస్తాలకు నిప్పంటించి తమ నిరసనను తెలియజేశారు. వరి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఉప సర్పంచ్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జయరాములు, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాధవ రెడ్డి, రైతులు తిరుపతయ్య, తెలుగు నారాయణ, మోహన్ రెడ్డి, సత్యా రెడ్డి, శంకర్ రెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడే పుణ్యకార్యం -

## - ఎస్ఆర్ఆర్ కళాశాలలో రెండు లక్షల

## విత్తన బంతుల ఉద్యమ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## ఘనంగా నిర్వహణ



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల లో వృక్షశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), ఎకో క్లబ్ ఆధ్వర్యంలో “రెండు లక్షల విత్తన బంతుల ఉద్యమం”కు ఘనంగా శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, పచ్చదన విస్తరణ లక్ష్యాలతో చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విశేష స్పందన తెలిపారు.వృక్షశాస్త్ర విభాగాధిపతి మరియు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుక్కోవెల శ్రీనివాస్ నేతృత్వంలో డాక్టర్ పడాల తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ రఘు రాధాకృష్ణ, డాక్టర్ మహమ్మద్ తాహీర్ హుస్సేన్, శ్రీమతి కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, శ్రీ ఎండి తాజుద్దీన్, శ్రీమతి ఆసంపల్లి స్వరూపారాణి సహా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వ్యవహరిస్తూ ఈ ఉద్యమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన “సీడ్ బాల్ మూమెంట్” గోడపత్రికను ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్ఆర్ఆర్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ ఎకో క్లబ్ ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వందలాది మొక్కలను నాటి సంరక్షించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామాలలో సైతం మొక్కల పెంపకానికి కృషి చేయడం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, కళాశాల చరిత్రలోనే ఇది ఒక విశిష్టమైన పర్యావరణహిత కార్యక్రమమని, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప ఉద్యమంగా నిలుస్తుందని అన్నారు.వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుక్కోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ, విత్తన బంతుల ద్వారా అడవుల విస్తరణ, జీవ వైవిధ్య పరిరక్షణ, వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ఉద్యమానికి అటవీ శాఖ, యువజన సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు విత్తనాలు అందించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అంబాల శంకరయ్య, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ కె. సుధాకర్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ నీలం శ్రీనివాసులు, ఎస్కేఎన్ఆర్ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఆడెపు శ్రీనివాసులు, జంతుశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ తోట మహేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి :

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :

మంచిర్యాల మే 19, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) :వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బపల్లి లోని గోదాము, నస్పూర్ మండల కేంద్రంలోని గోదాము, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెంకట్రావుపేట లోని గోదాము, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, దండేపల్లి మండలం కన్నెపల్లిలో గల రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రతి పౌరునికీ సమ న్యాయం ఎప్పుడు?

నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ “న్యాయ దినోత్సవం”గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధి కారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వ భౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలు గుల్లో సర్వసత్తాక సౌర్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు.రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభిం చాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది.ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం ‘జనగణమన’ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగా హనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు.

ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నా రనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

## ఉల్లి కాడలతో ఎన్నో ప్రయోజనాలు..

సాధారణంగా మనందరం ఎర్ర ఉల్లి, తెల్ల ఉల్లిపాయల్ని వంటల్లో ఎక్కువగా వాడుతుంటాం..అయితే, ఈ రెండింటికి వాటి సొంత ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్యకరమైన శరీరం కోసం మీ రోజువారీ ఆహారంలో ఉల్లిపాయలతో పాటు.. ఉల్లికాడలను కూడా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉల్లి కాడలతో కూడా ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. లేత ఉల్లికాడలు గొప్ప రుచిని, పోషకాలను పుష్కలంగా కలిగి ఉంటాయి. కెలరీలు, కొవ్వు తక్కువగా, పీచు ఎక్కువగా ఉండే ఉల్లి కాడలని తరచుగా తినేవారిలో అధికబరువు సమస్య తలెత్తదు. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉల్లికాడలలో విటమిన్ జ, విటమిన్ దీ2, థయామిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ా, విటమిన్ ఖ ని కూడా కలిగి ఉంటుంది. ఉల్లికాడలలో కాపర్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, క్రోమియం, మాంగనీసు, ఫైబర్ ఉన్నాయి. ఉల్లికాడలోని సల్ఫర్ కాంపౌండ్ బ్లడ్ ప్రెజర్ స్థాయిలను నియంత్రి0చడానికి, తగ్గించడానికి సహాయ పడుతుంది. ఉల్లికాడలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. కాలేయం చుట్టూ పేరుకుని ఉండే అధిక కొవ్వు తగ్గేలా చూస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారికి ఉల్లి కాడలు దివ్య ఔషధంగా చెబుతారు.. ఉల్లి కాడల్లోని గ్జియాంతిన్ అనే పదార్ధం కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఉల్లికాడలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి కూడా సహాయ పడతాయి. వీటిలోని కెమోఫెరాల్ అనే ఫ్లవనాయిడ్ రక్తనాళాలపై ఒత్తిడి లేకుండా, రక్తం సాఫీగా సరఫరా అయ్యేట్లు చేస్తుంది. ఉల్లికాడలను ఎక్కువగా వాడేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ఆస్టియోపొరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. వీటిలోని ఫొలేట్లు గుండె జబ్బులను అదుపులో ఉంచుతాయి. గుండె, రక్తనాళాలకు మంచిది. ఇది కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఉల్లికాడలలో ఉన్న క్రోమియం కంటెంట్ మధుమేహ బాధితులకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది. గ్లూకోజ్ శక్తిని పెంచుతుంది. ఉల్లికాడలో ఉన్న యాంటీ-బాక్టీరియల్ లక్షణం జలుబు, జ్వరానికి వ్యతిరేకంగా పోరాడటానికి సహాయ పడుతుంది. ఉల్లికాడలలోని యాంటి హిస్టమైన్ పలు ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కీళ్ళనొప్పులు, ఉబ్బస చికిత్సకు ఔషధంగా పని చేస్తుంది. ఉల్లికాడలలో స్థూల పోషకాలు ఉండడం వల్ల ఇది జీవక్రియ నియంత్రణకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది. అంతేకాదు..తరచూ ఉల్లికాడలు తినడం వల్ల శరీరంలో కొల్లాజెన్ పెరుగుతుంది. ఇది చర్మం మెరుపును పెంచుతుంది.

## ఆ మాత్రలు తీసుకుంటున్నారా..

కాలం మారుతున్న కొద్దీ మనుషుల ఆలోచనల్లో చాలా మార్పులు వస్తున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో మహిళల ఆలోచనల్లో కూడా చాలా తేడాలు కనిపిస్తున్నాయి. దానివల్ల పెళ్లికి ముందు రిలేషన్‌షిప్ లేదా పెళ్లయిన తర్వాత చాలా కాలం వరకు బిడ్డను కనడం లేదు.. ఇలా చాలా మంది సంతానానికి దూరంగా ఉంటున్నారు. అయితే, కొన్ని సార్లు మహిళలు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల .. గర్భం దాల్చుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో మహిళల్లో గర్భనిరోధక మాత్రలు వేసుకునే ధోరణి పెరిగింది. ఇది గర్భధారణను నిరోధించడానికి సమర్థవంతమైన పద్ధతి అయినప్పటికీ, దాని నిరంతర ఉపయోగం మహిళలకు అనేక సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. మహిళలు గర్భనిరోధక మాత్రలు ఎక్కువగా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో సంతానలేమి సమస్య పెరుగుతోంది. ఆడపిల్లలు చిన్నవయసులో గర్భనిరోధక మాత్రలు ఎక్కువగా వాడడం వల్ల భవిష్యత్తులో గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయని, ఇందుకోసం ఐవీఎఫ్ వంటి పద్ధతులను ఆశ్రయించాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, గర్భనిరోధక మాత్రల వినియోగం కూడా ఆలోచనాత్మకంగా చేయాలి.

రొమ్ము క్యాన్సర్ తర్వాత మహిళల్లో అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్. ఇది సంభవించడానికి గల కారణాల గురించి మనం మాట్లాడినట్లయితే, ఇది సంభవించడానికి ప్రధాన కారణాలలో ఒకటి గర్భనిరోధక మాత్రల వినియోగం. చిన్న వయస్సులో స్త్రీలు గర్భనిరోధకాలు ఉపయోగించి సెక్స్ చేయడం. ఒకరి కంటే ఎక్కువ మందితో.. ఎవరితోనైనా సెక్స్ చేయడం లాంటి కారణాల వల్ల గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల, ఈ ప్రమాదాన్ని నివారించడానికి, బాలికలు 9 నుండి 14 సంవత్సరాల వయస్సులో హ్యూఎ టీకాను పొందాలి. దీని నుంచి తమను తాము రక్షించుకోవడానికి మహిళలు కూడా ఈ టీకా తీసుకోవచ్చు.

గర్భనిరోధక మాత్రలు వాడితే కిడ్నీలపై చెడు ప్రభావం పడుతుందని, కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి, గర్భనిరోధక మాత్రలు ఎక్కువగా వాడకూడదు.. ఏదైనా ఔషధం డాక్టర్ సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. లేకపోతే ఈ మందులు హాని కలిగిస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. స్థూలకాయాన్ని పెంచుతాయిః గర్భనిరోధక మాత్రల దుష్ప్రభావాల గురించి మాట్లాడినట్లయితే, వాటిలో స్థూలకాయం కూడా ఉంటుంది. దీనిని నిరంతరాయంగా ఉపయోగించడం వల్ల, హార్మోన్లలో మార్పుల వల్ల బరువు పెరిగే సమస్య మహిళల్లో కనిపిస్తుంది.

ఈ ఊబకాయం భవిష్యత్తులో అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది. గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల మహిళల్లో పీరియడ్స్‌లో లోపాలు కనిపిస్తున్నాయని, దీంతో మళ్లీ సంతానలేమి, స్థూలకాయం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో, పీరియడ్స్ సక్రమంగా లేకపోవడం అనేక ఇతర సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, ఈ మందులను తీసుకునే ముందు, ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. అలాంటి మందులను మీ స్వంతంగా తీసుకోవడం మానుకోండి.

ఇక ఎముకలను ధృడంగా ఉంచడంలో,

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ డి ఎంతో అవసరమవుతుంది. రోజూ ఎండలోకూర్చోవడం, పాలు మరియు పాల ఉత్పత్తులు, చేపలు వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల తగినంత విటమిన్ డి అందుతుంది.అలాగే మహిళలు మెగ్నీషియం ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి. కండరాలు మరియు నరాల పనితీరుకు ఇది ఎంతో అవసరం. ఆకుకూరలు, గింజలు, తృణ ధాన్యాలు, చిక్కుళ్లు వంటిని రోజూ వారి ఆహారంలో భాగంగా తీసుకోవాలి. ఇక చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి గానూ విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకోవాలి. నిమ్మజాతికి చెందిన పండ్లను, బెల్ పెప్పర్స్, బ్రోకలి వంటి వాటిని తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత విటమిన్ సి అందుతుంది. అదే విధంగా రోజూ ప్రోటీన్ ఉండే ఆహారాలను కూడా తీసుకోవాలి.

కండరాల నిర్వహణలో, హార్మోన్ల ఉత్పత్తికి,

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇలా అనేక రకాలుగా ప్రోటీన్ మనకు అవసరమవుతుంది. ఇక శరీర బరువును అదుపులో ఉంచడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఫైబర్ ఎంతో అవసరం. కనుక స్త్రీలు ఫైబర్ ఉండే ఆహారాలను కూడా తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, గాయాలు త్వరగా నయం అయ్యేలా చేయడంలో జింక్ మనకు ఎంతో సహాయపడుతుంది. కనుక జింక్ ఉండే ఆహారాలైనటువంటి పాలు, గింజలు, తృణ ధాన్యాలు వంటి వాటిని రోజూవారి ఆహారంలో భాగంగా తీసుకోవాలి. మహిళలు రోజూ ఇలా అన్ని రకాల పోషకాలు ఉండేలా సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

## ఆదిత్య మంగళ రాజయోగంతో ఈ రాశులవారికి లాభాలే లాభాలు..

వచ్చే నెలలో సూర్యుడు, బుధుడు, శుక్రుడు మరియు అంగారక గ్రహంతో సహా నాలుగు ప్రధాన గ్రహాలు సంచారం చేయనున్నాయి. ఫిబ్రవరి 1న గ్రహాలకు అధిపతి అయిన బుధుడు, మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. దాని వల్ల ఆదిత్య మంగళ రాజయోగం కలుగుతుందని జ్యోతిష్య నిపుణులు వెల్లడించారు. అయితే, సూర్యుడు, కుజుడు కలయిక వల్ల ఈ రెండు రాశుల వారు లాభాలు పొందనున్నారు. ఆ రాశులేంటో ఇక్కడ తెలుసుకుందాం.

కన్యా రాశి:మంగళ రాజయోగంతో ఈ రాశి వారికి లాభాలు కలుగుతాయి. అంతేకాకుండా ఈ సమయంలో వీరు మొదలు పెట్టిన పనుల్లో సులభంగా విజయాలు సాధించగలుగుతారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు విజయం సాధిస్తారు. అలాగే మానసిక ప్రశాంతత కూడా పెరుగుతుందని జ్యోతిష్య నిపుణులు పేర్కొన్నారు. మీరు పని చేసే ఆఫీసులో ప్రమోషన్ కూడా పొందుతారు. ఈ ప్రత్యేక యోగం కారణంగా కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. పెట్టుబడులు పెట్టిన వారికి రెట్టింపు లాభాలు వస్తాయి.

తుల రాశి: ఆదిత్య మంగళ రాజయోగం మీ వైవాహిక జీవితంలో కొత్త మార్పులను తెస్తుంది. మీరు చేసే పనులలో మీకు అంతరాయం కలిగించేవి

మీ నుంచి దూరమవుతాయి. మీ సంబంధాలలో ప్రేమ మరియు శృంగారం పుడుతుందని జ్యోతిష్యులు పేర్కొన్నారు. ఇది మీ శృంగార సంబంధంలో బంధాన్ని కూడా పెంచుతుంది. ఇన్నేళ్ల పడిన శ్రమకు ఫలితం దక్కనుంది. వ్యాపారాల్లో లాభాలు పెరుగుతాయి. ఈ సమయంలో కారు కొనుగోలు చేసే అవకాశం ఉంది.

# నిజాం పాలనలో తొలి హిందూ పోలీస్ కమిషనర్ పింగళి





పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 - జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు.

ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించాడు.తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాల పాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగల్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్‌పెక్టర్) గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్ధత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతిగృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తిలోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది.

మాతృభాషపట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పధ్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

## మీకు మీరు గిలిగింతలు పెట్టుకుంటే ఎందుకు రాదు

చెక్కిలిగింతలు పెడుతుంటే వచ్చే నవ్వు ఆపుకోవడం చాలా కష్టం.చిన్న పిల్లు దేనికోసమైనా అలిగినప్పుడు పేరెంట్స్ వారికి కిత కితలు పెట్టి నవ్విస్తారు.అంతే కాకుండా ఒకరికి ఒకరు చెక్కిలి గింతలు పెట్టుకొని నవ్వుతారు. ఆ సరదా సందర్భం అందరికీ సంతోషాన్ని ఇస్తుంది.కొంత మంది స్నేహితులు, తన మిత్రుడికి తెలియకుండానే చెక్కిలి గింతలు పెట్టి నవ్విస్తాడు. అయితే వేరే వాళ్లు మనకు చెక్కిలి గింతలు పెడితే నవ్వు వస్తుంది. కానీ మనకు మనంగా గిలిగింతలు పెట్టుకుంటే అస్సలు నవ్వురాదు. మరి ఎందుకు ఇలా జరుగుతుంది. దీని వెనుకున్న అసలు రహస్యం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. మన మెదడులో సెరిబెలం అనేది ఉంటుందంట. ఇది స్వీయ చర్యలను పసిగడుతుంది. దీంతో మన శరీర భాగాలతో మనం ఏది చేసినా, దానికి తెలిసిపోయి నవ్వు రాదంట. అదే ఇతరులు కితకితలు పెట్టడం మనకు తెలియదు. దీంతో సెరిబెలం రియాక్షె చర్యకు ప్రతి చర్య జరిగుతుంది. అలా మనం మనకు తెలియకుండానే చలాకిగా నవ్వుతాం.

## వయాగ్రా టాబ్లెట్ పుట్టుక నేపథ్యం

వయాగ్రా దీని గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. అంగస్తంభన సమస్యలు ఉన్నవారు సెక్స్ సమయంలో తన భాగస్వామిని తృప్తి పరిచేందుకు దీన్ని వేసుకుంటూ ఉంటారు.ఒకప్పటి కాలంలో ఇది ఎంతో ఫేమస్ ఐన క్యాప్సిల్. అమెరికా, బ్రిటన్ దేశాలలో 1998లో ఇది మార్కెట్లలోకి దిగుమతి అయ్యింది. అంగస్తంభన సమస్యకు చెక్ పెట్టేందుకు అర్హత పొందింది. పూర్వం మెర్తిల్ ట్విడ్ ఫిల్ అనే ఓ పారిశ్రామిక పట్టణం బ్రిటన్ లోని సౌత్ వేల్స్ లో ఉండేది. ఆ పారిశ్రామిక పట్టణంలో ఉన్న ఉక్కు పరిశ్రమ మూతపడి అక్కడ పనిచేసే కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. తినడానికి తిండి లేక అలమటించారు. వారి ఆర్ధిక పరిస్థితులు వారిని క్లినికల్ గినీ పిగ్స్ గా మార్చి వయాగ్రా పుట్టేదేందుకు కారణం అయ్యింది. బీపీకి చెక్ పెట్టేందుకు ఫైజర్ సంస్థ సిల్డెనాఫిల్ 1990 ప్రారంభంలో యుకె-92, 480 అనే ఒక పిల్ ను ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగానే కొంతమంది నిరుద్యోగులను పనిలో చేర్చుకుని డబ్బులు చెల్లించారట. 1992లో క్లినికల్ ట్రయల్స్ కి వచ్చిన యువకులకు రోజుకు మూడు సార్లు చొప్పున పది రోజులు యుకె-92, 480 క్యాప్సిల్స్ ని వేసుకోవాలని తెలిపారట.

ఈ క్లినికల్ ట్రయల్స్ లో యువకుల్లో కొన్ని సైడ్ ఎఫెక్ట్ లు కూడా కనిపించాయి. దీంతో పాటు మామూలు సమయంలో లాగా కాకుండా అంగస్తంభన ఎక్కువగా ఉన్నట్టు వాళ్లు వైద్యులకు తెలిపారు. అంగం ఇంతకు ముందు కన్నా ఎక్కువగా గట్టి పడినట్లు చెప్పారట. దీన్ని గమనించిన ఫైజర్ సంస్థ నపుంసకత్వం పైన కూడా రీసెర్చ్ చేసేందుకు అడుగు ముందుకేసిందట. 1994లో స్వాంజీలో నెక్ట్స్ లెవల్ క్లినికల్ ట్రయల్స్ చేసేందుకు అంగస్తంభన సమస్య ఉన్నవారికి పరీక్షలు నిర్వహించిందట. ఈ ట్రయల్స్ లో ఫైజర్ సంస్థకు అనుకున్న ఫలితాలు కనిపించాయి. 1998 మార్చి 27న ఎఫ్.డీ.ఏ అప్రూవల్ పొందిన వయాగ్రా అంగస్తంభన సమస్యకు చెక్ పెడుతుందని అమెరికా, బ్రిటన్ లో మార్కెట్లలోకి వచ్చేసింది. 1998 లో మార్కెట్ లోకి వచ్చిన పిల్ 2008 వరకు 200 కోట్ల డాలర్ల వార్షిక విక్రయాలతో చరిత్ర సృష్టించింది. 1995 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 15 కోట్ల మంది పురుషులు అంగస్తంభన సమస్యలు ఎదుర్కొన్నారని. 2025 వరకు 32 కోట్లకు వీరి సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.మీ ఆలోచనలు, క్యూరియాసిటీ డౌన్ అర్థం చేసుకోవడానికి సుముఖత ఇక్కడ ముఖ్యమైనవి. అలాగే హెల్తీ ఇంటెలెక్చువల్ సరిహద్దులు.. అంటే.. ఒక విషయం గురించి మాట్లాడటానికి అది తమకు తగిన సందర్భమా కాదా? అని కూడా పరిగణించాలి. అలాగని మీరు అన్ని ఆలోచనలు, అభిప్రాయాలను అంగీకరించాలని దీని అర్థం కాదు. హెల్తీ అన్‌హెల్తీ డిస్కషన్స్ మధ్య విభేదాలను గుర్తించి మంచి మార్గంలో నడవడమే ఇంటెలెక్చువల్ టాకింగ్స్. సెల్ఫ్ బౌండరీస్‌లో ఇది చాలా ముఖ్యం

## తిన్న పది నిమిషాలకే ఆకలి వేస్తోందా

ఆకలి వేయడం, ఇష్టమైన ఆహారం తినడం మానవ లక్షణం. కానీ తిన్న ఐదు లేదా నిమిషాలకే మళ్లీ తినాలనిపిస్తే, దాంతోపాటు గుండె దడ, కళ్లు బైర్లు కమ్మడం వంటి ఇబ్బందలు తలెత్తితే అనుమానించాల్సిందే అంటున్నారు వైద్య నిపుణులు.ఎందుకంటే టైప్ -2 దయాబెటిస్ ప్రారంభానికి ముందు కూడా కొందరిలో ఇవే లక్షణాలు పొడచూపుతాయట. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరగడంవల్ల ఇలా జరుగుతుంది. నిజానికి టైప్ 2 మధుమేహం జీవక్రియను ప్రభావితం చేస్తుంది. బాధితుల్లో గ్లూకోజ్ లెవల్స్‌లో హెచ్చు తగ్గులు సంభవిస్తుంటాయి. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా యూజ్ చేసుకోలేనప్పుడు అధిక ఆకలి, దామం వంటివి అనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే కొంతకాలానికి చేస్తే కిడ్నీలు, హార్ట్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరిగినప్పుడు, అలాగే తగ్గినప్పుడు కూడా అధికంగా దాహం వేయడం, ఆకలి వేయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు బాధితులు రెండుమూడు బాటిళ్ల నీళ్లు తాగినా దాహం తీరదు. తరచుగా యూరిన్‌కు వెళ్లాలనిపిస్తుంది. గ్లూకోజ్ లెవల్స్ క్రాశ్ అయ్యే క్రమంలో గుండె వేగంగా కొట్టుకోవడం, కాళ్లు, చేతులు చెమటలు పట్టడం, కళ్లు తిరగడం వంటివి ఆకస్మికంగా సంభవిస్తాయి. దీంతోపాటు కొన్నిసార్లు బ్రెయిన్‌లోని న్యూరాన్స్ మధ్య సిగ్నలింగ్ సిస్టమ్ ఫెయిల్ అవ్వడంవల్ల గందరగోళం ఏర్పడుతుంది. ఇక మహిళల విషయానికి వస్తే బ్లడ్ షుగర్ పెరగడంవల్ల శరీరంలో టెస్టోస్టిరాన్ అధికంగా ఉత్పత్తి అయి తలపై వెంట్రుకలు రాలడం, ముఖంపై వెంట్రుకలు పెరగడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొనే వారు ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దు. వైద్య నిపుణులను సంప్రదించాలి.

## మీరు సంతోషంగా ఉండాలా

మీరు క్రికెట్ ఆడాలంటే.. ఆ గేమ్‌లో ఉన్న రూల్స్ అండ్ బౌండరీస్ పాటించాలి. వాటిని అనుసరిస్తూనే బెస్టుగా ఆడే ప్రయత్నం చేయాలి. లైఫ్ కూడా అంతే. ఏది సాధించాలన్నా, మంచి మంచి అవకాశాలు సొంతం చేసుకోవాలన్నా కొన్ని సెల్ఫ్ బౌండరీస్ సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొందరు సరిహద్దులు నిర్ణయించుకోవడం విజయానికి ఆటంకంగా మారుతాయని చెప్తుంటారు. కానీ అన్ని విషయాల్లోనూ ఇది నిజం కాదు. పైగా మీకంటూ కొన్ని పర్సనల్ అండ్ సెల్ఫ్ బౌండరీస్ లేకుంటే సక్సెస్ సాధ్యం కాదంటున్నారు నిపుణులు. జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఎటువంటి సెల్ఫ్ బౌండరీస్ అవసరమో సూచిస్తున్నారు. ఆకలి వేసినప్పుడు, రెస్ట్ అవసరం అయినప్పుడు, వివిధ సందర్భాల్లో పర్సనల్ స్పేస్ కావాలనిపించినప్పుడు నిర్మొహమాటంగా మీ బౌండరీస్ పాటించడంవల్ల సంతోషంగా ఉండగలుగుతారు. దీంతోపాటు భావోద్వేగాలను మేనేజ్ చేయడం, మెయింటెన్ చేయడంలోనూ సొంత ఆలోచనలు, సరిహద్దులు కలిగి ఉండాలి. ఇక ఎమోషనల్ బౌండరీస్ అన్నీ భావాలతో ముడిపడి ఉంటాయి. వాటిని కలిగి ఉండటంవల్ల మీరు హ్యాపీగాఉండగలుగుతారు. పైగా ఎవరితో ఏ విషయాలను చెప్పుకోవాలో, భావాలను వ్యక్తం చేయాలో తెలుసుకోవడం ఇందులో ముఖ్యం.సమయం - సందర్భంఎవరికైనా సమయం, సందర్భం చాలా ముఖ్యం. దానిని జాగ్రత్తగా ఉపయోగించుకోవడం మీ పరిధిలో ఉండేలా చూసుకోండి. పనిలో ఉన్నప్పుడు, బయట ఉన్నప్పుడు ఎప్పుడు ఏం చేయాలనే విషయంలో మీ కంఫర్టును బట్టి టైమ్ బౌండరీస్ సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే.. దీనివల్ల మీకు మీరు ప్రాధాన్యత ఇచ్చుకోవడంతో పాటు మీరు చేసే పనిలో శ్రద్ధ చూపుతారు. అన్నింటికీ అతిగా కట్టుబడి ఉండకుండా తగినంత సమయాన్ని మాత్రమే కేటాయించండి. ప్రాధాన్యతలను మీరు అర్థం చేసుకున్నప్పుడు ఇతర వ్యక్తులకు ఇచ్చే సమయాన్ని పరిమితం చేయడం చాలా సులభం అవుతుంది. ఉదాహరణకు 'ఈ వారాంతంలో నేను ఆ ఈవెంట్‌కి రాలేను, నేను ఒక గంట మాత్రమే ఉండగలను. ఈరోజు చాట్ చేయడానికి మీకు సమయం ఉందా?" అనేవి టైమ్ బౌండరీస్‌గా పేర్కొనవచ్చు. దీంతోపాటు లైంగికత విషయంలోనూ సెల్ఫ్ బౌండరీస్ కలిగి ఉండటం మంచిది. సమ్మతి, అగ్రిమెంట్, రెస్పెక్ట్, ప్రయారిటీస్, కోరికలను అర్థం చేసుకోవడం, ప్రైవసీ వంటివి ఇందులో భాగంగా ఉంటాయి.ఇంటెలెక్చువల్ టాకింగ్స్ఇంటెలెక్చువల్ టాకింగ్స్ లేదా బౌండరీస్ అనేవి మీ ఆలోచనలను బట్టి ఉండేవి. ముఖ్యంగా ఇవి ఉత్సుకతను సూచిస్తాయి.

# చిరస్మరణీయులు కాకర్ల



కాకర్ల సుబ్బారావు పేరొందిన రేడియాలజిస్ట్. నిమ్స్ ఆసుపత్రిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. వైద్యశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గాను 2000 సంవత్సరం లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చింది.సుబ్బారావు 1925 జనవరి 25 న, కృష్ణా జిల్లా పెదముత్తేవి గ్రామంలో ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.తమ గ్రామంలో పాఠశాల లేనీ కారణాన సుబ్బారావు ఏడవ వరకు ఇంటి వద్దే చదువుకున్నారు. అనం తరం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనున్న చల్లపల్లిలో పాఠశా ల చదువు పూర్తి చేశారు. 1937 - 1944 మధ్యలో బందరు లోని హిందు కళాశాలలో పట్టభద్రు డయ్యారు. ఆయన మొదట ఇంజనీరు కావాలనుకున్నా, విశాఖ పట్నం లో ఎంబిబిఎస్ కి సీటు రాగా, తమ వారికి ఎవరికీ తెలియ కుండా విశాఖపట్నం వెళ్ళి ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్య విద్యలో చేరారు. 1950 లో ఉత్తీర్ణు డయ్యారు. తర్వాత భారత సైన్యంలో పనిచేయాలనుకున్నా, కొన్ని అనారోగ్య సమస్యల వలన అధికారులు అంగీకరించలేదు.

1951 సంవత్సరంలో హౌస్ సర్జన్సీ చేసిన తరువాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితోషికంతో అమెరికా వెళ్ళి, న్యూయార్క్ విశ్వ విద్యాలయంలో ఎం.ఎస్ పూర్తి చేశారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీలో ఫెలోషిప్ కూడా పూర్తి చేసి, స్వ దేశానికి తిరిగి వచ్చారు. అమెరికాలో వైద్య పరీక్షలైన అమెరికా రేడియాలజి బోర్డు పరీక్షలలో 1955 సంవత్సరంలో ఉత్తీర్ణులై న్యూయార్క్, బాల్టిమోర్ నగరాలలోని ఆసుపత్రులలో 1954-1956 సంవత్సరం వరకు పనిచేశారు. సుబ్బారావు 1956 సంవత్సరంలో ఇండియా తిరిగి వచ్చి హైదరాబాదు నగరంలో ఉన్న ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, అక్కడే ప్రధాన రేడియాలజిస్టుగా పదోన్నతి పొందారు. 1970లో సుబ్బారావు మళ్ళీ అమెరికా వెళ్ళి, యునైటెడ్ కింగ్‌డమ్ వారి ఫెల్లో ఆఫ్ రాయల్ కాలేజి ఆఫ్ రేడియాలజిస్టు అనే పట్టా సంపాదించు కొన్నారు. అమెరికా లోని అనేక ఆసుపత్రు లలో పనిచేశారు.1986 సంవత్సరంలో నందమూరి తారక రామా రావు ప్రవాస ఆంధ్రులకు చేసిన విజ్ఞప్తి మేరపు సుబ్బారావు దేశానికి తిరిగి వచ్చి హైదరాబాదులోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్ (నిమ్స్) లో చేరారు. నిమ్స్ ఆసుపత్రి సుబ్బారావు చేరక మునుపు వరకు ఎముకల ఆసు పత్రిగా ప్రసిద్ధి చెందింది.

సుబ్బా రావు అక్కడ చేరాక అన్ని విభాగా లనూ అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కార్పోరేటు ఆసు పత్రులకు దీటైన స్థాయికి తీసుకొని వచ్చారు. నిమ్స్ సంస్థ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా రోగుల చికిత్సా పరంగా, వైద్య వృత్తి శిక్షణా పరంగా, వైద్య పరిశోధన పరంగా, పేరెన్నిక కలిగిన వైద్య సంస్థగా కృషి చేశారు.సుబ్బారావు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మెట్టమెదటి అద్యక్షులు, వ్యవస్థాపకులు. సుబ్బారావు రేడియాలజిలో అనేక పుస్తకాలు, జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు వ్రాశారు. దేశ విదేశాలలో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు. యాభై ఏళ్ల అనుభవంలో అనేక బహుమతులు, సన్మానాలు పొందారు.సుబ్బారావు వైద్యశాఖకు, మాన వాళికి చేసిన సేవకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఇండియా రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చార్టరు సుబ్బారావుకు 2001 మార్చి 17న జీవితకాలపు కృషి అవార్డు ప్రదానం చేశారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2021 ఏప్రిల్ 16 న మరణించారు.

## ఆర్జీవికి మరోమారు చుక్కెదురు!

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ సస్పెన్షన్‌ను తెలంగాణ హైకోర్టు మరోసారి పొడిగించింది. మరో మూడు వారాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 'వ్యూహం' సినిమాలో ఉన్న అభ్యంతరకర సన్నివేశాలను తొలగించి మరోసారి రివ్యూ చేయాలని సెన్సార్ బోర్డు నిపుణుల కమిటీని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కొత్త సెన్సార్ సర్టిఫికెట్ జారీ విషయంలో మూడు వారాల్లోపు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ సినిమాపై హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సినిమా రాజకీయంగా తమను కించపరిచే విధంగా, తమ ప్రతిష్టతకు భంగం కలిగించే విధంగా ఉందంటూ నారా లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ ఈ నెల 11 వరకు విడుదలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ నిర్మాత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. సినిమా సకాలంలో విడుదల కాకపోవడం వల్ల కోట్లల్లో నష్టం వచ్చిందని నిర్మాత తరపున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. స్పందించిన హైకోర్టు సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేయడంతో సినిమా విడుదలపై ప్రతిష్టంభన కొనసాగుతుంది.

## దేవర తప్పుకుంటే.?

ఈ ఏడాది తెలుగు నుంచి రాబోతున్న అత్యంత భారీ చిత్రాల్లో దేవర ఒకటి. ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన సినిమా కావడం.. జనతా గ్యారేజ్ తర్వాత మళ్లీ అతను కొరటాల శివ దర్శకత్వంలో నటిస్తుండడంతో దీనిపై భారీ అంచనాలే ఉన్నాయి.చిత్ర బృందం ప్రకటించిన ప్రకారం అయితే ఇంకో 70 రోజుల్లోనే ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాలి. ఏప్రిల్ 5 డేట్‌ను అందుకునే దిశగా చిత్ర బృందం ప్రణాళిక ప్రకారమే అడుగులు వేస్తుండగా.. ఇప్పుడు అనుకోని అవాంతరం ఎదురైంది. ఈ సినిమాలో విలన్ పాత్ర చేస్తున్న సైఫ్ అలీఖాన్ షూటింగ్ సెట్లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు. ఆయనకు అయినవి కొంచెం పెద్ద గాయాలే. ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిన పరిస్థితి తలెత్తింది. సైఫ్ ఆసుపత్రి పాలైన విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. చిన్న గాయాలైతే ఈ అవసరం పడేది కాదు. సైఫ్ పాత్రకు సంబంధించి ఇంకా కొన్ని కీలక సన్నివేశాలు తీయాల్సి ఉండగా.. ఆయన కొన్ని వారాల పాటు అందుబాటులోకి రాడని తెలుస్తోంది. దీంతో చివరి షెడ్యూల్ చిత్రీకరణ ఆలస్యం అవుతోంది. టైట్ షెడ్యూల్స్ మధ్య పని చేస్తున్న చిత్ర బృందానికి ఇది పెద్ద షాకే. దీని వల్ల ఏప్రిల్ 5న సినిమాను రిలీజ్ చేయడం దాదాపు అసాధ్యం అని తెలుస్తోంది. ఆ పరిస్థితుల్లో సినిమాను వేసవి చివరికి లేదా ఏడాది ద్వితీయార్థానికి వాయిదా వేసుకోవడం మినహా మరో మార్గం లేదు. ఈ విషయమై మరి కొన్ని రోజుల్లో క్లారిటీ రావచ్చు. దేవర వాయిదా పడేట్లయితే.. సమ్మర్ సినిమాల రిలీజ్ డేట్ల విషయంలో చాలా మార్పులు జరుగుతాయి. ఫ్యామిలీ స్టార్, టిల్లు స్క్వేర్, డబుల్ ఇస్మార్ట్ లాంటి చిత్రాలు దేవర డేట్‌ను గ్రాబ్ చేసుకోవడానికి ప్రయత్నించనున్నాయి. దేవర పాన్ ఇండియా సినిమా కావడంతో వేరే భాషల్లో సినిమాల రిలీజ్ డేట్లలోనూ మార్పులు చోటు చేసుకోవచ్చు.

## అతడి ఓపిక.. అద్భుతం

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరైన యువ నాయిక అనన్య పాండే.కొన్నాళ్లుగా ఆదిత్యరాయ్ కపూర్‌తో ప్రేమలో ఉంది. ఈ విషయాన్ని తను ఏనాడూ దాచుకోవడానికి ప్రయత్నించలేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అతడిలో నచ్చే గుణాలను ఏకరువు పెట్టింది. 'ఆదిత్య చాలా ఓపికగా ఉంటాడు. 'ఆషికీ 2' తర్వాత తనకి చాలా అవకాశాలొచ్చాయి. కానీ వేటినీ తొందరపడి ఒప్పుకోలేదు. అతడికి నచ్చే ప్రాజెక్టు వచ్చే దాకా ఎదురు చూశాడు. ఒక్కసారి ఒప్పుకున్నాక ఆ పాత్రతో ప్రేమలో పడిపోతాడు. వందశాతం మనసు పెట్టి పని చేస్తాడు. ఎంత ఆలస్యమైనా సరే.. పరిశ్రమ నుంచి వచ్చే ఒత్తిళ్లకు ఏమాత్రం లొంగడు' అంటూ ప్రియుడిని తెగ మెచ్చుకుంది. 'ఆదరాబాదరాగా ఒప్పుకొని, ఒకేసారి నాలుగైదు సినిమాల్లో కనపడాలనే ఆతృత అతడికేమాత్రం ఉండదు. తనపై తాను నమ్మకం ఉంచుకొని నచ్చే కథ దొరికేవరకు ఎంతో ఓపిగ్గా ఉంటాడు' అంటూ మరిన్ని వివరాలు వెల్లడించింది. మరోవైపు అనన్య చివరిసారిగా సిద్ధాంత్ చతుర్వేది తెరకెక్కించిన 'ఖోగయే హమ్ కహా'లో కనిపించింది. తాజాగా పారిస్ ఫ్యాషన్ వీక్‌లో రెడ్ కార్పెట్‌పై ఆకట్టుకునే ఆహార్యంతో అలరించింది అనన్య.

## కాస్త బ్రేక్ కావాలి!

అచ్చ తెలుగు అందం శ్రీలీలకు అవకాశాలైతే వస్తున్నాయి కానీ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే ఈ భామ తారాపథంలో దూసుకుపోయింది. యువతరంలో తిరుగులేని ఫాలోయింగ్ సంపాదించుకోవడంతో వరుసగా భారీ అవకాశాలు వరించాయి. అయితే ఆ స్థాయిలో విజయాలు దక్కలేదు. ఇటీవల విడుదలైన 'గుంటూరు కారం' చిత్రంలో శ్రీలీల పాత్రకు అంతగా ప్రాధాన్యం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమాలకు కాస్త విరామమిచ్చి తన చదువుపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందట. శ్రీలీల వైద్య విద్యార్థిని అనే విషయం తెలిసిందే. ఓవైపు సినిమాలు చేస్తూనే ఈ అమ్మడు చదువును కూడా కొనసాగిస్తున్నది.

## మీ చీరకు చిల్లులున్నాయా.. ఇదేనండి తాజా ట్రెండ్!

మగువలు ఎంతగానో ఇష్టపడేదాంట్లో చీరలు ఒక్కటి. మార్కెట్‌లోకి ఏ కొత్తరకం చీర వచ్చిందా.. ఎలాంటి కలర్స్‌లో ఏ రకం సారీస్ ఉన్నాయో అని ఆన్‌లైన్‌లో తెగ మహిళలు వెతుకుతారు.ముఖ్యంగా ఈ మధ్యకాలంలో అమ్మాయిలు, ఏ చిన్న శుభకార్యం జరిగినా, బర్త్ డే పార్టీస్‌కు కూడా చీరకట్టుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.కాస్త ట్రెండీగా, చూడనికీ ఫ్యాషన్‌గా ఉన్న చీరలను కొనుగోలుచేస్తున్నారు. అంతే కాదండోయ్..మూవీస్‌లో హీరోయిన్స్ ఏ డిజైన్ సారీస్ కట్టుకున్నారు, ప్రీరిలీజ్ ఈవెంట్‌కి ఎలాంటి సారీస్‌తో వస్తున్నారో చూసి అలాంటి డిజైన్స్ కోసం ఆన్ లైన్ షాపింగ్ యాప్స్‌లో తెగ వెతుగుతున్నారంట. అయితే అబ్బాయిలకు చిల్లులు పడిన ప్యాంట్స్ ఎలా ట్రెండ్‌నో, ఇప్పుడు అమ్మాయిలకు కూడా చిల్లులు పడిన సారీనే ట్రెండ్ అయిపోయిందంట. ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల ఓ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బాటిల్ గ్రీన్ కలర్‌లో ఉన్న కట్వర్క్ సారీలో మెరిసింది. ఇక చిల్లులు చిల్లులుగా ఉన్న ఆ సారీలో ఆ అందాల సుందరి గ్లామర్ గురిచి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. దీంతో అమ్మాయిలు ఆ సారీ కోసం వెతకడం ప్రారంభించారంట. దాని ధర ఎంత? ఎక్కడ దొరుకుతుందని నెట్టింట్లో తెగి వెతుకున్నతున్నట్లు ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కాగా ఆ డిజైనర్ వేర్ సారీ ధర 1.59లక్షల రూపాయలంట.

## చికెన్ లివర్ తింటున్నారా

చికెన్ అనగానే ప్రతి ఒక్కరికీ నోట్లో ఊరిళ్లు పుడతాయి. చిన్నా పెద్దా అని తేడా లేకుండా చికెన్ లాగిస్తుంటారు. చికెన్ మంచూరియా, చికెన్ ఫ్రై, చికెన్ 65, చికెన్ ఫ్రై, చికెన్ కర్రీ, గ్రిల్ చికెన్, గోంగూర చికెన్, చికెన్ బిర్యాని.. ఇలా చికెన్‌తో ఏ ఐటెమ్ తయారు చేసినా ఎంతో ఇష్టంగా తింటారు. కొంతమందైతే డైలీ చికెన్ వండి పెట్టినా ఎలాంటి మోహమాటం లేకుండా కాదనకుండా తినేవారుంటారు. ఆరోగ్యానికి చికెన్ కన్నా మటన్ అని తెలిసినా చికెన్ ప్రియులే ఎక్కువగా ఉన్నారు. చికెన్ తినడం వల్ల మన శరీరానికి ప్రోటీన్లు పుష్కలంగా అందుతాయి.అలాగని క్రమం తప్పకుండా చికెన్ తినడం అంత మంచిది కాదు. మన ఆరోగ్యానికి ఎంత మేలు చేసే ఆహారమైన పరిమితిగా తింటేనే ఆరోగ్యానికి మంచిది. కాగా డైలీ చికెన్ తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. అయితే కొంతమంది ఎంతో ఇష్టంగా చికెన్ లాగించినప్పటికీ చికెన్ లివర్ తినడానికి అస్సలు ఇష్టపడరు. మరికొంతమంది లివర్ వల్ల అనారోగ్య సమస్యలేమైనా ఎదుర్కోవాల్సి వస్తదని తినడానికి వెనకడుగు వేస్తారు. తాజాగా చికెన్ లివర్‌తో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయో వైద్య నిపుణులు వెల్లడించారు. చికెన్‌లోని కాలేయాన్ని కొంతమంది లొట్టలేసుకుంటూ తింటారు. కొంతమంది మాత్రం లివర్ తినడానికి ఆసక్తి చూపించరు. అయితే చికెన్ కాలేయంలో చాలా పోషకాలుంటాయి. అవి మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో మేలు చేస్తాయి. అలాగే లివర్‌లో బి విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి ప్రెగ్నెన్సీ మహిళలకు, వారి గర్భంలో పెరుగుతున్న పిల్లలకు ప్రోమెటమాలిక్ శక్తి యొక్క అదనపు బూస్ట్ అందిస్తుంది. 3.5 ఔన్స్‌లో చికెన్ లివర్‌లో 12 మైక్రోగ్రాముల కేటు ఉంటుంది. ఇవి శరీరంలోని రక్తం ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. రక్తహీనతతో బాధపడుతున్న వారికి లివర్ మంచి మెడిసిన్ అని చెప్పుకోవచ్చు. రక్తహీనత కణాల సమస్యలు ఉన్నవారికి కంటి సమస్యలు, గోర్లు సమస్యలు ఉన్నవారికి లివర్ ఎంతో మేలు చేస్తుంది. అలాగే ఇమ్యూనిటీ పెంచుతుంది. చికెన్ లివర్‌తో కళ్ళు, చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో విటమిన్ ఎ కీలక పాత్ర పోషిస్తుంది.

## నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ ఉంది

'డంకీ' సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న తాప్సీ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' చిత్రంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."ఇండస్ట్రీ ఏదైనా నటీనటులకు ఒక పవర్ ఉంటుంది. దాంతోపాటే కొన్ని బాధ్యతలు కూడా ఉంటాయి.ఇతర నటీనటులను వేలెత్తి చూపించి.. వాళ్లు ఇలాంటివి చేయకుండా ఉండాల్సిందని చెప్పే మనస్తత్వం నాకు లేదు. ఎందుకంటే, అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ సమాజం మనకు ఇచ్చింది. నేను అయితే బ్లాక్ బస్టర్ కావడంతో ప్రభాస్ అభిమానులకు క్రిస్మస్.. హిట్ సెంటిమెంట్ గా మారింది. దీంతో ప్రభాస్ మరో చిత్రాన్ని క్రిస్మస్ కి తేవాలని చూస్తున్నట్లు సమాచారం. ఆ చిత్రమే.. రాజాసాబ్. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి టైటిల్, ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ చేయగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంతకు ముందు ఈ సినిమాపై ఉన్న నెగిటివిటీ మొత్తం పక్కకు వెళ్ళిపోయింది. ఇప్పటికే సగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది ద్వితీయార్థంలో రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. తాజా సమాచఅలాంటి కథలకు ఓకే చెప్పను" అని తాప్సీ అన్నారు.దేశ సరిహద్దుల ద్వారా అక్రమంగా ప్రయాణించడాన్ని డాంకీ ట్రావెల్ అంటారు. పంజాబీ వాళ్లు దానిని 'డంకీ' అని పిలుస్తుంటారు, అలా.. భారత్ నుంచి ఎన్నో దేశాలు దాటి యూకేలోకి అక్రమంగా ప్రవేశించే స్నేహితుల చుట్టూ తిరిగే కథతో రూపొందిన చిత్రమిది. రాజ్‌కుమార్ హిరాణీ దర్శకత్వం వహించారు. షారుక్ ఖాన్, విక్కీ కౌశల్, తాప్సీ కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కి గత రెండేళ్లుగా వరుస షూటింగ్స్‌తో చదువుపై అంతగా దృష్టి పెట్టలేకపోయిందట. ప్రస్తుతం ఈ భామ చేతిలో రెండు చిత్రాలున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి చదువుపై దృష్టిపెట్టబోతున్నదట. కథల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించాలనే నిర్ణయానికొచ్చిందని అంటున్నారు.

## జుట్టు ఒత్తుగా పెరగాలంటే...

ఇటీవలలో వయసు తరహా లేకుండా ఆడవారిలో, మగవారిలో కూడా జుట్టు రాలే సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.. దీన్ని తగ్గించుకోవడం కోసం ఎన్నో కెమికల్స్ ఉన్న ప్రొడక్ట్స్‌ని, హెయిర్ ఆయిల్స్ ,రకరకాల షాంపులు లను వాడుతూ ఉంటారు. అయితే వాటిలో ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అయితే ఈ సమస్య నుంచి బయట పడాలంటే మన వంట గదిలోనే ఉండే పదార్థాలతోనే ఈ టానిక్ తయారు చేసుకోవచ్చు.. దీనిని పది రోజులు వాడినట్లయితే జుట్టు రాలే సమస్య సులభంగా తగ్గిపోతుంది. ఈ చిట్కా కోసం మొదటగా రెండు చెంచాల బియ్యం ని తీసుకోవాలి. అయితే ఈ బియ్యం అన్ పాలీష్ అయితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే బియ్యం నానబెట్టిన నీటిని కూడా వినియోగించడం వలన జుట్టు రాలడం సులభంగా తగ్గుతుంది. ఈ నీటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.అలర్జీలు, సైనస్ ఇన్ఫెక్షన్, ముక్కులోపలి భాగం వాచిపోవడం, అడినాయిడ్స్ అన్నీ కూడా శ్వాస మార్గానికి అడ్డంకులే కారణమంటున్నారు. మధ్య వయసు, ఆపై వయసుకు వచ్చిన తర్వాత గొంతు భాగం సన్నబడుతుంది. దీనివల్ల గురక రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే మహిళలతో పోలిస్తే పురుషుల్లో గురక సమస్య ఎక్కువగా వస్తుంది. వాయు నాళాలు తక్కువ వ్యాకోచంతో ఉంటాయి. అధిక బరువు ఉండడం వల్ల మెడ, గొంతు భాగంలో అధిక బరువు పడినా గురకకు దారితీస్తుంది. సైనస్ సమస్యలో ముక్కు నాసికా కుహరములు జామ్ అవుతాయి. దీంతో గాలి కష్టంగా వెళ్లాల్సి వచ్చి శబ్దం బయటకు వస్తుంది. మద్యం, పొగతాగడం, ట్రాంక్విలైజర్ ఔషధాలైన లోరజ్ పామ్, డైజిపామ్ కండరాలకు పూర్తి విశ్రాంతిని కలిగిస్తాయి. దానివల్ల కూడా గురక రావచ్చు. ముఖ్యంగా కార్పొరేట్ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇలా గురక సమస్యతో బాధపడుతుంటారట. దీనికి కారణం పని ఒత్తిడే.

కావున ఇది జుట్టుకి చాలా బాగా ఉపయోగపడుతుంది. తరువాత రెండు చెంచాల మెంతులను వేసుకోవాలి. ఈ మెంతులు జుట్టు పొడిబారకుండా చేసి జుట్టు రాలే సమస్యను తగ్గిస్తుంది. అలాగే జుట్టుకి కావలసిన పోషకాలను కూడా అందిస్తుంది. అదేవిధంగా జుట్టుకి మార్చరైజర్ గా కూడా సహాయపడుతుంది. తరువాత రెండు చెంచాల లవంగాలు కూడా తీసుకోవాలి. ఈ లవంగాలు జుట్టు పొడవుగా ఒత్తుగా పెరగడమే కాకుండా ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తుంది. ఒక గిన్నె తీసుకొని దాన్ని స్టవ్ పైన పెట్టి ఒక కప్పు నీళ్లు పోసుకోవాలి. వాటిలో మనం ముందుగా తీసుకున్న లవంగాలు, మెంతులు, బియ్యం వేసుకోవాలి. వేసుకొని వాటిని బాగా మరిగించుకోవాలి. ఒక గ్లాసు నీళ్లు అర గ్లాస్ అయ్యేవరకు మరిగించి పసుపు కలర్ లో వచ్చిన తర్వాత స్టవ్ ఆపుకోవాలి. తదుపరి ఈ నీటిని వడకట్టుకొని చల్లార్చుకోవాలి. తర్వాత దీనిని స్ప్రే బాటిల్ లో పోసుకొని. జుట్టు మొత్తానికి స్ప్రే చేసుకోవాలి. అయితే దీనిని తప్పక చల్లారిన తర్వాతనే స్ప్రే చేయాలి. ఈ టానిక్ జుట్టుకి చాలా బాగా సహాయపడుతుంది.

ఈ టానిక్ ను నిత్యము జుట్టుకి స్ప్రే చేసుకోవచ్చు.. ఇలా చేసిన పది నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. తరువాత ఈ విధంగా పది రోజుల వరకు వాడుకోవడం వలన జుట్టు రాలే సమస్య తగ్గిపోయి జుట్టు పొడవుగా ఒత్తుగా పెరుగుతుంది. అదేవిధంగా ఇన్ఫెక్షన్స్ దురద చుండ్రు లాంటి ఇబ్బందులు కూడా దూరం అవుతాయి. మా జుట్టు బాగా రాలిపోతుంది. అనుకున్న వారు ఈ టానిక్ ని ఒకసారి వాడి చూడండి.. మీ జుట్టు చాలా బాగా పెరుగుతుంది. ఈ టానిక్ వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఎందుకంటే దీనిలో ఎటువంటి కెమికల్స్ ఉండవు. ఈ టానిక్ ని చిన్న వయసు నుండి పెద్ద వయసు వారి వరకు అలాగే పురుషులు కూడా దీనిని చాలా బాగా వాడుకోవచ్చు.. దీనిని వాడడం వలన జుట్టు ఎంత పల్చగా ఉన్న కూడా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.కావున ఈ జుట్టు రాలే సమస్య ఉన్నవారు దీన్ని తప్పక వాడండి.

## మెడపై నలుపును అందంగా మార్చే టిప్స్

చాలా మంది చూడటానికి చాలా అందంగా వుంటారు. వారి ముఖం కాంతివంతంగా ఉంటుంది. కానీ వారి మెడ మాత్రం చాలా నల్లగా ఉంటుంది. అలా ఉంటే చూపరులను సరిగ్గా ఆకట్టుకోలేరు.ముఖం తెల్లగా ఇంకా అందంగా ఉండి మెడ నల్లగా ఉన్న తర్వాత చూడటానికి చాలా విచిత్రంగా అందవిహీనంగా కనిపిస్తారు.చాలా ప్రయత్నాలు చేసిన తర్వాత కూడా ఆ నలుపు అస్సలు వదిలించుకోవడం చాలా కష్టం. మీరు కూడా ఇలాంటి నల్లని మచ్చతో ఇబ్బంది పడుతుంటే.. కొన్ని హోం రెమెడీస్‌తో పరిష్కరించుకోవచ్చు. వీటిని పాటించడం ద్వారా మీరు కొన్ని రోజుల్లో నల్లని మెడను వదిలించుకోవచ్చు. మీరు నల్లటి మెడపై మచ్చను తొలిగించుకునేందుకు.. పటిక, బేకింగ్ సోడా, రోజ్ వాటర్ మిశ్రమాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఇది మెడలోని నలుపును సులభంగా పోగొట్టడానికి కూడా సహాయపడుతుంది.మెడ నలుపును పోగొట్టడానికి (క్లీన్ డార్క్ నెక్) ఒక చెంచా పటిక పొడిని తీసుకుని అందులో సమాన పరిమాణంలో ముల్తానీ మిట్టి కలపాలి. దీని తరువాత, 1 టీస్పూన్ రోజ్ వాటర్, 1-2 టీస్పూన్ నిమ్మరసం మిక్స్ చేసి పేస్ట్ సిద్ధం చేయండి. దీని తరువాత, ఈ పేస్ట్‌ను నల్ల మెడ, శరీరంలోని ఇతర భాగాలపై బాగా రాయండి. పేస్ట్ అప్లై చేసిన తర్వాత 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి బాగా ఆరనివ్వాలి.

పటిక, ముల్తానీ మిట్టి పేస్ట్ అప్లై చేసిన 20 నిమిషాల తర్వాత శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి. అయితే, ఈ సమయంలో సబ్బును అస్సలు ఉపయోగించకూడదని గుర్తుంచుకోండి. మెడ కడగడానికి నీటిని మాత్రమే ఉపయోగించాలి. ఎలాంటి క్రీములు, రసాయనాలు, పౌండర్లు వాడకూడదు.మెడ నలుపును తొలగించడానికి.. మీరు ఈ రెమెడీని వారానికి 3-4 సార్లు క్రమం తప్పకుండా చేయాలి. అయితే మరింత అద్భుతమైన ఫలితాల కోసం నిద్రపోయే ముందు దీన్ని ఉపయోగించండి. దీంతో మెడలోని నలుపు త్వరగా తొలగిపోతుంది.

## జమ్మూ- కాశ్మీర్‌లో చూడాల్సిన ప్రదేశాలు

జమ్మూ-కాశ్మీర్‌లోని వైష్ణో దేవి దర్శనం కోసం వెళుతున్నట్లయితే, అక్కడికి సమీపంలో ఉన్న కొన్ని అద్భుతమైన ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు.హిందూ మతంలో వైష్ణో దేవి యాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ చాలా మంది భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. అందుకే వైష్ణో దేవి దర్శనం కోసం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దేశనలుమూలల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ముఖ్యంగా నవరాత్రుల రోజుల్లో ఎక్కువ మంది సందర్శకులు ఇక్కడికి చేరుకుంటారు. ఈ సంవత్సరం నవరాత్రులు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 4 వరకు మరియు దసరా అక్టోబర్ 5 న జరుపుకుంటోన్న సందర్భంగా ఇక్కడికి దగ్గరలో ఉన్న కొన్ని పర్యాటక అందాలను పలకరిద్దాం.

పట్నీతోప్: వైష్ణో దేవాలయం ఆధ్యాత్మికతకు కేంద్రంగా గుర్తింపు పొందితే, ఇక్కడికి దగ్గరలో ఉన్న పట్నీతోప్ పర్యాటక ప్రదేశంగా ప్రసిద్ధి పొందింది. ఈ ప్రాంతమంతా సహజ సిద్ధమైన ప్రకృతి సంపదతో నిండి ఉంటుంది. హిమాలయాల ఒడిలో ఉన్న దట్టమైన దేవదారు మరియు ఎత్తైన పర్వతాల మధ్య దాగిన పట్నీతోప్ అందాలు మాటల్లో చెప్పలేం. ఇక్కడికి వచ్చే పర్యాటకులు పారాగ్లైడింగ్, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ మొదలైన అనేక సాహస క్రీడలను మనసారా ఆస్వాదించవచ్చు. చలికాలంలో ఇక్కడికి వెళితే మంచు కురుస్తుంది. నవరాత్రి రోజుల్లో, వైష్ణో మాత సందర్శించడానికి వచ్చే భక్తులతోపాటు దాదాపు అన్ని రకాల పర్యాటకులు ఖచ్చితంగా ఇక్కడ సందర్శనకు చేరుకుంటారు. కత్రా నుండి పట్నీతోప్‌కి సుమారు గంట ప్రయాణం చేస్తే సరిపోతుంది.

సనాసర్: వైష్ణో దేవి ఆలయం సందర్శించిన తర్వాత కుటుంబసమేతంగా ఏదైనా హిల్ స్టేషన్‌ని సందర్శించాలనుకుంటే మాత్రం నేరుగా సనాసర్ చేరుకోవాలి. ఈ అందమైన ప్రదేశాన్ని మనసారా ఆస్వాదించేందుకు చాలా ప్రకృతి అందాలు మిమ్మల్ని ఆహ్వానిస్తాయి. ఇక్కడి పారాగ్లైడింగ్, బోట్ రైడ్ మరియు రాక్ క్లైంబింగ్ వంటి అనేక ఇతర సాహస క్రీడలను ఆస్వాదించవచ్చు. అంతేకాదు, ఇక్కడి కాశ్మీరీ సంస్కృతిని దగ్గరగా చూసేందుకు ఈ ప్రదేశం సరైన ఎంపిక. కత్రా నుండి దాదాపు రెండు గంటలు ప్రయాణం చేయడం ద్వారా సనాసర్ చేరుకోవచ్చు.బాటోట్: బాటోట్ చాలా అందమైన మరియు ప్రసిద్ధ హిల్ స్టేషన్. చీనాబ్ నది ఒడ్డున ఉన్న ఈ ప్రదేశానికి సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ అనుభవించే విశ్రాంతి క్షణాలు జీవితంలో మర్చిపోలేని అనుభూతులను అందిస్తాయి. ఎత్తుపల్లాల పచ్చిక మైదానాల్లో తిరగడంతో పాటు ఇక్కడి అటవీప్రాంతంలో క్యాంపింగ్ అదనపు ఆకర్షణగా చెప్పొచ్చు. ఇది కాకుండా, ఇక్కడ ట్రెక్కింగ్ కూడా ఆనందించవచ్చు. కత్రా నుండి బాటోట్‌కు 81 కిలోమీటర్లు. అలాగే, పట్నీతోప్ నుండి 12 కిలోమీటర్ల దూరంలో బాటోట్ ఉంటుంది.ఝుజ్జర్ కోట్లి: ఝుజ్జర్ కోట్లి వైష్ణో దేవాలయం చుట్టుపక్కల చూడవలసిన ఉత్తమమైన మరియు అందమైన ప్రదేశాలలో ఒకటి. ఇక్కడి ప్రకృతి అందాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి. అందుకే ఈ ప్రాంతం కుటుంబసమేతంగా గడిపేందుకు అనువైన పిక్నిక్ స్పాట్‌గా ప్రసిద్ధి పొందింది. మీరు ఇక్కడ అడ్వెంచర్ గేమ్‌లను కూడా ఆస్వాదించవచ్చు. వైష్ణో దేవాలయం నుండి ఝుజ్జర్ కోట్లి దాదాపు 31 కిలోమీటర్లు ఉంటుంది.

# బుద్ధం శరణం గచ్ఛామి



అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమై యున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ (బ్రహ్మ లేఖలు)", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం – కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది.

అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు – చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

## గేమ్ ప్లాన్ మారుస్తున్న శంకర్

ఒకేసారి రెండు ప్యాన్ ఇండియా సినిమాలు తీస్తున్న దర్శకుడు శంకర్ దేవర గురించి వస్తున్న వార్తలు చూసి గేమ్ ప్లాన్ మారుస్తున్నారని ఇన్ సైడ్ టాక్. ఏప్రిల్ 5 విడుదల కావాల్సిన జూనియర్ ఎన్టీఆర్ మూవీకి సమయం సరిపోదనే ఉద్దేశంతో వాయిదా తప్పదనే దిశగా ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.దానికి తోడు సైఫ్ అలీఖాన్ ఆసుపత్రి పాలై చిన్న సర్జరీతో ఇంటికొచ్చి విశ్రాంతి తీసుకోవడం సమస్యని మరింత జటిలం చేసింది. ఎప్పటి నుంచి జాయిన్ అవుతాడనే దాని గురించి ఎలాంటి స్పష్టత లేదు. సైఫ్ స్వయంగా చెబితే తప్ప దేవర టీమ్ సైతం ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. దీన్ని శంకర్ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారట. ఒకవేళ దేవర కనక నిజంగా తప్పుకునే పనైతే భారతీయుడు 2ని అదే డేట్ కి తీసుకొస్తే ఎలా ఉంటుందనే దిశగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ముందు అనుకున్న డేట్ అయితే ఏప్రిల్ 12. కానీ ఇప్పుడు పెద్ద వీకెండ్ ఖాళీ అవుతోంది కాబట్టి ఆ స్థానాన్ని తాము తీసుకుంటే ఎలా ఉంటుందనే కోణంలో లైకా సంస్థ ప్రతినిధులతో సాధ్యాసాధ్యాలను విశ్లేషిస్తున్నారు. ఇది తేలాలంటే ముందు దేవర అనౌన్స్ మెంట్ రావాలి. కానీ ఇప్పటికిప్పుడు ఎలాంటి పుకార్లు వచ్చినా స్పందించే ఉద్దేశం కొరటాల బృందంలో లేదు. ఎందుకైనా మంచిదని భారతీయుడు 2 పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేశారు. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ ని సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేయాలని చూస్తున్న నిర్మాత దిల్ రాజుకి సహకరించాలంటే ముందు కమల్ హాసన్ సినిమాకు మోక్షం కలిగించాలి. పైగా శంకర్ చేతిలో ఇండియన్ 3 ఉంది. అది కూడా ఈ సంవత్సరమే షూటింగ్ పూర్తి చేసే సంకల్పంతో ఉన్నారు శంకర్. నిజంగా దేవర డ్రాప్ అయినా దాని మీద ఫ్యామిలీ స్టార్, టిల్లు స్క్వేర్ ఇప్పటికే కన్నేశాయి. చూస్తుంటే పరిణామాలు రాబోయే రోజుల్లో చాలా ఆసక్తికరంగా మారబోతున్నట్టు కనిపిస్తోంది.

## మెగా రామాయణానికి అన్నీ రెడీ

హిందూ పురాణ పురుషుల పాత్రలను సరిగ్గా వాడుకుంటే ఎంత గొప్ప ఫలితాలు వస్తాయో హనుమాన్ సినిమా రుజువు చేసింది. ఇందులో హనుమంతుడి పాత్రను అద్భుతంగా చూపించిన ప్రశాంత్ వర్మ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాడు.ఐతే పురాణ పురుషుల పాత్రలను ఎలా చూపించకూడదో చెప్పడానికి గత ఏడాది 'ఆదిపురుష్' సినిమా నిదర్శనం. మన హీరో అని మొహమాటపడకుండా మాట్లాడుకుంటే రాముడి పాత్రలో ప్రభాస్‌ను కూడా అందులో సరిగా చూపించలేదు.ఇక రావణుడి పాత్రలో సైఫ్‌ను చూపించిన విధానం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. మిస్ కాస్టింగ్, చెత్త విజువలైజేషన్‌తో రామాయణాన్ని ఎంతగా చెడగొట్టాలో అంతగా చెడగొట్టాడు ఓం రౌత్. ఐతే ఇప్పుడు బాలీవుడ్లో మరో రామాయణానికి రంగం సిద్ధమైంది. ఆదిపురుష్ లాగా కాకుండా ఈ సినిమా బెటర్‌గా ఉంటుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.దంగల్ దర్శకుడు నితీశ్ తివారి రూపొందించనున్న ఈ రామాయణంలో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించబోతున్నారు. ప్రముఖ బాలీవుడ్ క్రిటిక్, ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ కాస్టింగ్‌ను ధ్రువీకరిస్తూ ట్వీట్ వేశాడంటే.. ఈ ముగ్గురే ముఖ్య పాత్రలను పోషిస్తున్నాడని ఖరారైంది. ఈ రామాయణం మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. ఈ మెగా ప్రాజెక్టులో టాలీవుడ్ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ కూడా భాగం కానున్నట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. మరి ఇప్పుడు క్షుడా ఆయన ఈ ప్రాజెక్టులో ఉన్నాడో లేదో చూడాలి. సరైన కాస్టింగ్ ఎంచుకోవడంతోనే నితీశ్ తివారి సగం సక్సెస్ అయిపోయాడు. ఇక ఆదిపురుష్ తరహా పిచ్చి విజువలైజేషన్ లేకుండా.. సహజంగా ఈ కథను తెరకెక్కిస్తే అద్భుతమైన ఫలితాన్ని అందుకోవడానికి అవకాశముంటుంది.

## మళ్లీ క్రిస్మస్ రేసులో ప్రభాస్

బాహుబలి తర్వాత ప్రభాస్ నుంచి మూడు సినిమాలు పెద్ద డిజాస్టర్లే అయ్యాయి. ఆ తర్వాత అతడికి ఉపశమనాన్ని ఇచ్చిన చిత్రం సలార్. ఈ సినిమా గత ఏడాది క్రిస్మస్ కానుకగా రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ అయింది.నిజానికి సలార్ సెప్టెంబర్ నెలాఖరులోనే రావాల్సినప్పటికీ.. అనివార్య కారణాలతో క్రిస్మస్ సీజన్లో రిలీజ్ అయింది.డంకీ లాంటి పెద్ద సినిమాతో పోటీపడి బ్లాక్ బస్టర్ కావడంతో ప్రభాస్ అభిమానులకు క్రిస్మస్.. హిట్ సెంటిమెంట్ గా మారింది. దీంతో ప్రభాస్ మరో చిత్రాన్ని క్రిస్మస్ కి తేవాలని చూస్తున్నట్లు సమాచారం. ఆ చిత్రమే.. రాజాసాబ్. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి టైటిల్, ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ చేయగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంతకు ముందు ఈ సినిమాపై ఉన్న నెగిటివిటీ మొత్తం పక్కకు వెళ్ళిపోయింది. ఇప్పటికే సగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని రాజాసాబ్ ను 2024 క్రిస్మస్ సీజన్లో విడుదల చేసే యోచన చేస్తోందట చిత్ర బృందం. ముందు దసరాకు అనుకున్నప్పటికీ.. అప్పటికి ఆల్రెడీ బెర్తులు బుక్ అయి ఉండడంతో క్రిస్మస్ సీజన్ పై దృష్టిసారించినట్లు సమాచారం. సెంటిమెంట్ గా కూడా ఇది కలిసొస్తుందని చూస్తున్నారట. డిసెంబర్ 20 డేట్ కూడా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్ తో పాటు మరో ఇద్దరు కథానాయికలు నటిస్తున్నారు.

## జాతి ఉన్మాదానికి వ్యతిరేకంగా జర్మనీలో భారీ ర్యాలీలు

లీప్‌జిగ్ : మితవాద పార్టీ జాతి ఉన్మాద చర్యలకు నిరసనగా జర్మనీలోని లీప్‌జిగ్‌లో ఇటీవల భారీ ప్రదర్శన నిర్వహించారు. రాజకీయ నాయకులు, మాజీ మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు దీనికి మద్దతు తెలిపారు. జర్మనీలోని మిగతా పట్టణాలకు కూడా నిరసనలు వ్యాపించాయి. నియో నాజీలంతా ఒక చోట చేరి దేశం నుంచి వలసవాసులను తరిమేసే విషయమై చర్చించినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ నియోనాజీల సమావేశానికి జర్మన్ మితవాద పార్టీ ఎఎఫ్‌డి సభ్యులు కూడా పాల్గొన్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. శరణార్థులను సామూహికంగా గెంటివేయడం పై ఈ సమావేశం కేంద్రీకరించినట్లు జర్నలిజం నెట్‌వర్కు కరెక్టివ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తలు జర్మన్ పౌరులను షాక్‌కు గురి చేశాయి. వలసవాదులను ద్వేషించే మితవాద పార్టీలను నిషేధించాలని వారు నినదించారు. జర్మనీలో యూరోపియనేతరులు, శ్వేతేతరులు గణనీయ సంఖ్యలో ఉన్నారు. అసహనం, జాత్యహంకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించేది లేదని యువకులు వీధుల్లోకి వచ్చి నినదించారు. బెర్లిన్‌లో జరిగిన నిరసనలో సుమారు 100,000 మంది ప్రజలు పాల్గొన్నారు. పశ్చిమ నగరమైన కొలోన్‌లో జరిగిన ప్రదర్శనలో 70,000 మంది ప్రజలు కూడా పాల్గొన్నారు. శుక్రవారం హాంబర్గ్‌లో మరియు శనివారం స్టుట్‌గార్ట్ మరియు నురేమ్‌బెర్గ్‌లో భారీ ప్రదర్శనలు జరిగాయి. గతానికి భిన్నంగా, జర్మనీలోని చిన్న పట్టణాలు కూడా తీవ్రవాద పార్టీలకు వ్యతిరేకంగా పోరాటాలతో బాధపడుతున్నాయి.

## పచ్చి మితవాద పార్టీ ఎన్‌పిడికి నిధులు కట్

కార్ల్స్‌ృహె (జర్మనీ) : పచ్చి మితవాద పార్టీ అయిన నేషనల్ డెమోక్రటిక్ పార్టీ (ఎన్‌పిడి)కి ఇకపై ప్రభుత్వ నిధులు అందవని జర్మనీ కోర్టు తీర్పు చెప్పింది. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడానికి లేదా మొత్తంగా నిర్మూలించడానికి ఎన్‌పిడి, ఆ పార్టీ అధ్యక్షుడు డై హీమట్ లక్ష్యంగా చేసుకున్నారంటూ న్యాయస్థానం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. రాడికల్ పార్టీలకు ప్రభుత్వ నిధులు అందకుండా నివారించేలా జర్మనీ చట్టంలో మార్పులు తీసుకువచ్చిన తర్వాత ఎన్‌పిడికి ప్రభుత్వ నిధులు అందకుండా కోత విధించాలంటూ జర్మనీ పార్లమెంట్, ప్రభుత్వం 2019లో కోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పచ్చి మితవాద ఎన్‌పిడి పార్టీకి ప్రభుత్వ నిధుల్లో జర్మనీ కోత విధించవచ్చని రాజ్యాంగ కోర్టు మంగళవారం పేర్కొంది. దీంతో జాతీయవాద ఆల్టర్‌నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) పార్టీకి కూడా శిక్ష విధిస్తారా లేదా అనే చర్చకు ఈ రూలింగ్ ఆజ్యం పోసింది. ఎన్‌పిడి, అడాల్ఫ్ హిట్లర్ నాజీ పార్టీని పోలి వుందంటూ 2017లోనే కోర్టు పేర్కొంది. అయితే ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించేంత బలంగా లేదని అందువల్ల నిషేధించరాదని నిర్ణయించింది. ప్రధాన స్రవంతిలోని రాజకీయ నేతల మధ్య పోరు కావడంతో ఈ రూలింగ్‌ను అందరూ నిశితంగా పరిశీలిస్తున్నారు. తాజాగా కోర్టు తీర్పుతో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు ప్రభుత్వ నిధులు అందవని ఒక సంకేతం పంపినట్లైందని హోం మంత్రి నాన్సీ ఫాజర్ వ్యాఖ్యానించారు.

## స్టడీ పర్మిట్లను కుదించిన కెనడా

ఒట్టావా : విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్ల పరిమితిని తగ్గించడంతో పాటు సంఖ్యను కూడా కుదిస్తూ కెనెడా నిర్ణయం తీసుకుంది. స్టడీ పర్మిట్లకు ఇక నుంచి రెండేళ్లపాటు పరిమితి విధించనున్నట్లు ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ సోమవారం ప్రకటించారు. ఇప్పుడు ఇస్తున్న వాటిలో మూడో వంతు పర్మిట్లపై కోత పెట్టనున్నట్లు తెలిపారు. దేశీయంగా ఇళ్ల కొరత తీవ్రమవుతుండటం, నిరుద్యోగ రక్కసి కోరలు చాచడం వంటి సవాళ్లతో సతమతమౌతున్న నేపత్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దశాబ్దం క్రితంతో పోలిస్తే దేశంలో విదేశీ విద్యార్థుల సంఖ్య మూడింతలు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. పరిమితి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది 3.64 లక్షల మంది విద్యార్థులకు పర్మిట్లు లభించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. 2023తో పోలిస్తే ఇది 35 శాతం తక్కువ. 2025కు సంబంధించిన అంచనాలను ఈ ఏడాది చివర్లో వెల్లడిస్తామని మిల్లర్ తెలిపారు. 8మంది స్వల్ప గాయాలతో బయటడ్డారు. మంగళవారం ఉదయం 10.20 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విదేశీ విద్యార్థుల అనుమతి విధానాన్ని మరింత మెరుగుపర్చి వారికి ఉన్నతమైన విద్యను అందించడమే పరిమితి వెనుక ప్రధాన ఉద్దేశమని వివరించారు. అలాగే తగినన్ని నివాసాలను అందుబాటులో ఉంచడం కూడా ఓ కారణమన్నారు. ఇక్కడికి వచ్చే వారందరికీ సరైన వనరులు అందివ్వకపోవడం సమంజసం కాదని తాము భావిస్తున్నామన్నారు. నిరాశతో వారు సొంత దేశానికి తిరిగి వెళ్లడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నగర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ బిమన్ బసు, పొలిట్‌బ్యూరో సభ్యులు సూర్యకాంత మిశ్రా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో కంచెను తొలగించాలి

మెక్సికో సిటీ : మెక్సికోతో గల సరిహద్దులో టెక్సాస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేజర్ వైర్ కంచెను కట్ చేయడాన్ని సరిహద్దు గస్తీ ఏజెంట్లు పునరుద్ధరించవచ్చని అమెరికా సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది. దేశంలోకి శరణార్థులు, మైగ్రేంట్లు రాకుండా నిరోధించేందుకు టెక్సాస్ ప్రభుత్వం ఈ కంచె నిర్మాణాన్ని చేపట్టింది. కాగా, 5-4 ఓట్ల తేడాతో సోమవారం వెలువడిన ఈ రూలింగ్ బైడెన్ సర్కార్‌కు విజయంగా కనిపిస్తోంది. గత నెల్లో కంచెను కట్ చేయడాన్ని ఆపాలంటూ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు, ఏజెంట్లకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య సాగుతున్న న్యాయ పోరులో తాజాగా ఈ తీర్పు వెలువడింది. మెక్సికోతో 46 కిలోమీటర్ల పొడవునా గల సరిహద్దులో రేజర్ వైర్‌తో కంచెను నిర్మించాలంటూ టెక్సాస్ రిపబ్లికన్ గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ ఆదేశాలు జారీ చేశారు. రెండేళ్ళుగా ఈ నిర్మాణం సాగుతోంది. ఈ కంచెను దాటడానికి ప్రయత్నించిన అనేకమంది గాయపడ్డారు. నెత్తురోడే గాయాల పాలయ్యారు. సాధారణంగా ఫెడరల్ ప్రభుత్వ అధీనంలోనే సరిహద్దు నియంత్రణ వుంటుంది. ఈ కంచె వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొంటాయని అమెరికా న్యాయ విభాగం వాదిస్తోంది. దీనివల్ల సరిహద్దుల్లో గస్తీ నిర్వహించే బలగాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైట్‌హౌస్ ప్రతినిధి ఏంజెలో ఫెర్నాండెజ్ హెర్నాండెజ్ తెలిపారు.

## రాహుల్ భద్రతపై అమిత్ షాకు లేఖ రాసిన ఖర్గే

అసోంలో రాహుల్ గాంధీ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. అసోంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ కు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, అనేక భద్రతా లోపాలు వెలుగుచూశాయని ఖర్గే వివరించారు. ఆ మేరకు అనేక ఘటనలను తన లేఖలో ప్రస్తావించారు. ముఖ్యంగా, జనవరి 22న నాగావ్ జిల్లాలో రాహుల్ గాంధీ కాన్వాయ్ ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారని, వారు రాహుల్ గాంధీకి అత్యంత సమీపానికి వచ్చారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఓ జాతీయ స్థాయి నేత కాన్వాయ్ లోకి ఇతరులు చొరబడి సమీపానికి రావడం అత్యంత అభద్రతో కూడిన పరిస్థితి అని వివరించారు. ఇంత జరుగుతున్నా అసోం పోలీసులు ప్రేక్షకుల్లా చూస్తూ ఉన్నారని, కొన్నిసార్లు పోలీసులే దగ్గరుండి బీజేపీ కార్యకర్తలను రాహుల్ కాన్వాయ్ లోకి పంపించారని ఖర్గే ఆరోపించారు. ఇప్పటివరకు అసోం పోలీసులు ఎవరినీ అరెస్ట్ చేయకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు. రాహుల్ యాత్ర ముందుకు సాగేకొద్దీ%ా% ముప్పు అధికమవుతోందని, ఇకనైనా మీరు జోక్యం చేసుకోవాలని అమిత్ షాను కోరారు. రాహుల్ యాత్రకు తగిన భద్రత కల్పించేలా అసోం ముఖ్యమంత్రి, డీజీపీలకు దిశానిర్దేశం చేయాలని ఖర్గే తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## తమిళనాడు ప్రభుత్వానికి జయలలిత బంగారం, వజ్రాభరణాలు

బెంగళూరు : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత నుంచి స్వాధీనం చేసుకున్న విలువైన బంగారు నగలను, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ అభరణాల వినియోగంపై తమిళనాడు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపింది. జయలలిత, ఇతరులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మెటీరియల్ సాక్ష్యాల్లో భాగంగా ఈ అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల్లో భాగంగా ఈ కేసును కర్ణాటకలో విచారిస్తున్నారు. అందువలన ఈ అభరణాలన్నీ ప్రస్తుతం కర్ణాటక ట్రెజరీలో ఉన్నాయి. పై తీర్పును అదనపు సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి హెచ్ఎ మోహన్ వెలవరించారు. కాగా, ఈ అభరణాలను దక్కించుకోవడానికి జయలలిత బంధువులు అర్హులు కాదని కోర్టు గతంలోనే తీర్పు ఇచ్చింది. జయలలిత మేనకోడలు, మేనల్లుడు జె దీప, జె దీపక్ వేసిన పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయాలని ఇచ్చిన తీర్పులో.. 'నగలను వేలం వేయడానికి బదులుగా తమిళనాడు హోం శాఖకు అప్పగించడం ద్వారా తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయడం మంచిది' అని జడ్జి పేర్కొన్నారు. అలాగే, ఈ కేసును కర్ణాటక రాష్ట్రంలో విచారించిన కారణంగా విచారణ ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5 కోట్లు చెల్లించాలని కూడా ప్రత్యేక కోర్టు తీర్పు ఇచ్చింది. చెన్నైలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో జయలలితకు సంబంధించిన ఖాతాలో ఉన్న ఫిక్సడ్ డిపాజిట్ నుంచి ఈ చెల్లింపులు జరపాలని పేర్కొంది. జయలలిత, ఆమె సన్నిహితురాలు శశికళ, జయలలిత పెంపుడు కుమారుడు సుధాకరన్, శశికళ కోడలు జె.ఇళవరసిపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసును బెంగళూరులోని ప్రత్యేక కోర్టు విచారించింది., ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిపిఎం ఘన నివాళులర్పించింది. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ ఉద్దేశ్యం 'ఐక్యత, విశ్వాసం, త్యాగం' అని, నేటికి ఇది ఎంతో అవసరమని సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఆయన ఈ మేరకు పోస్టు చేశారు. కొల్‌కతాలోని రాజా సుబోధ్ మల్లిక్ కూడలిలో సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ నేతృత్వంతో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# విశాల సమాజ ప్రయోజనాల కోసమే...

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) 1951 జులై 1న ఆవిర్భవించింది. ఇన్సూరెన్స్ రంగ జాతీయీకరణ కోరుతూ మొదటి సమావేశంలోనే తీర్మానాన్ని ఆమోదించి. ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీ లన్నింటిని కలిపి జాతీయీకరణ చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేసేలా పోరాడిన చరిత్ర 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్'ది.'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సు కొరకే' అనే ఇన్సూరెన్స్ జాతీయీకరణ లక్ష్యాల సాధన కోసం ప్రచార, పోరాట కార్యాచరణతో నిరంతరం సైద్ధాంతిక నిబద్ధతతో ఎఐఐఇఎ పయనించింది. ఎమర్జెన్సీ కాలంలోనే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు గొంతెత్తి నినదించింది. ఎల్ఐసీని స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా విభజించాలన్న నాటి ప్రభుత్వ యత్నాలను నిలువరించింది. మల్హోత్రా కమిటీ, బీమారంగ సంస్కరణలు, ప్రయివేటీకరణ వంటి అంశాలకు వ్యతిరేకంగా కోటి యాభై లక్షల సంతకాల సేకరణతో విస్తృత ప్రజాభిప్రాయాన్ని 'పీపుల్స్ పిటిషన్' పేరుతో పార్లమెంట్‌కు సమర్పించింది. ఎల్ఐసీ, ఇన్సూరెన్స్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను కలిసి వివరించి పార్లమెంట్‌లో అనేక సార్లు జాతీయ ఇన్సూరెన్స్ రంగ పరిరక్షణ కోసం చర్చ జరిగేలా నినదించింది. ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలపై జాతీయ కార్మిక సంఘాలతో కలిసి సమ్మెలలో పాల్గొని సమర శంఖం పూరించింది. వేతన సవరణ, పెన్షన్ సాధనతో సహా అనేక సౌకర్యాలు, సదుపాయాలను సాధించి మెజారిటీ ఉద్యోగుల మన్ననలు పొందిన ట్రేడ్ యూనియన్ ఎఐఐఇఎ.

ఎల్ఐసీ, జాతీయ సాధారణ బీమా పరిశ్రమల వ్యవస్థాగత లక్ష్యాల పరిరక్షణ, విశాల ఉద్యోగుల ఐక్యత, ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీల పోటీని ఎదుర్కొని సంస్థను మార్కెట్ లీడర్‌గా నిలపడం... ప్రయివేటీకరణ, డిజిన్వెస్ట్‌మెంట్ విధాన ప్రభావం నుంచి జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవడం, ఎల్ఐసీ-ఐపీఓ అనంతర పరిణామాలపై పట్టాదారులకు భరోసా కల్పించడం వంటి అనేక బహుముఖ సవాళ్ళను ఎఐఐఇఎ ఎదుర్కొంటోంది. నేటి సవాళ్ళు గతంలో ఎదుర్కొన్న వాటి కంటే పెద్దవి. భారత దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు ఎల్ఐసీ ఒక ప్రధానమైన ఆర్థిక సంస్థగా భావించింది గనకే ఎల్ఐసీ పబ్లిక్ ఇష్యూను ఎఐఐఇఎ వ్యతిరేకించింది. మూడు దశాబ్దాలుగా ఇన్సూరెన్స్ ప్రయివేటీకరణ, డిజిన్వెస్ట్‌మెంట్‌కు వ్యతిరేకంగా ఎఐఐఇఎ చేసిన మహోన్నత ప్రచార ఉద్యమం ఫలితంగానే వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, పౌర సమాజం ఎల్ఐసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయవద్దని ప్రభుత్వానికి హితవు పలికాయి. కానీ ప్రభుత్వం వీటన్నింటినీ తోసిపుచ్చి తాను నిర్ణయించిన డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని చేరేందుకు, బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ఎల్ఐసీ-ఐపీఓ ప్రక్రియను కొనసాగించింది.

యుద్ధ ప్రభావంతో మార్కెట్ స్థితిగతులు ప్రతికూలంగా ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం హెచ్చు స్థాయిలో ఉంది. ఇష్యూకు విదేశీ మదుపరులు దూరంగా ఉండే పరిస్థితి. అయినప్పటికీ 3.5శాతం మేరకు ఈక్విటీ షేర్లను డిజిన్వెస్ట్‌మెంట్ చేయాలన్న తన నిర్ణయాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ ప్రక్రియలో ఎల్ఐసీ ఎంబెడెడ్ విలువను అతి తక్కువగా చేసి చూపించడం గమనార్హం. ప్రభుత్వం ఎల్ఐసీ వాటాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి కేటాయింపు విధానాన్ని 2022 మే 12 నాటికి బహిర్గత పరిచింది. దీని ప్రకారం ప్రభుత్వంతో పాటుగా మొత్తం 4007528 వాటాదారులను ఎల్ఐసీ కలిగి ఉంది. ప్రభుత్వ విచక్షణా రహిత కార్యాచరణ వలన ఎల్ఐసీ షేర్లు, విలువ తగ్గి డిస్కౌంట్‌తో ట్రేడై మదుపరులను నిరుత్సాహపరిచింది. అయితే ఇది మొత్తం స్టాక్ మార్కెట్ ట్రెండ్‌లో భాగంగా జరిగిన పరిణామం. అయినప్పటికీ ఈ ప్రక్రియ ఎఐఐఇఎ పేర్కొన్నట్టుగానే ఎల్ఐసీ ప్రతిష్టకు భంగం కలిగించింది.

స్టాక్ మార్కెట్‌లో ఎల్ఐసీ షేరు విలువ తీరుకు, వాస్తవ ఎల్ఐసి వ్యాపార పని తీరుకు అంతరం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలలోనూ ఎల్ఐసీ తన మార్కెట్ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మే నెల 2022 ముగింపు నాటికి ప్రీమియం ఆదాయంలో 99.63శాతం వృద్ధి రేటును, పాలసీల సంఖ్యలో 73.49శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. ఇదే సమయంలో ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలు 64.96శాతం ప్రీమియం ఆదాయంలోనూ, 48.73శాతం పాలసీల సంఖ్యలోనూ వృద్ధి రేటు నమోదు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీ ఇప్పటికే 25 లక్షల నూతన పాలసీలను అమ్మింది. ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలతో పోల్చినపుడు ఎల్ఐసీ పని తీరు స్థాయి ఎక్కువగానూ, నిర్వాహణ ఖర్చు చాలా తక్కువగానూ ఉంది. మరి ఎందుకు ఎల్ఐసీ అద్భుత పని తీరును మార్కెట్ డిస్కౌంట్ చేస్తోంది అనేదే ప్రశ్న? ఎల్ఐసీ ప్రభుత్వ అజమాయిషీలో కొనసాగడం, మార్కెట్ ఎప్పుడూ ప్రభుత్వ రంగ సంస్థల విలువను డిస్కౌంట్ చేయడమే దీనికి కారణం. ఎల్ఐసీ నిర్మాణ శైలి ఎప్పుడూ షేర్ విలువ లాభాల కన్నా, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన అంశానికే ప్రాధాన్యత ఇస్తుంది.

ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్ఐసీలో మరింతగా వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పట్టాదారుల ప్రయోజనాలను ఎల్ఐసీ సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఎఐఐఇఎ వ్యవస్థాపక దినోత్సవ లక్ష్యం. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఐపీఓను వ్యతిరేకించినప్పటికీ చిన్న ఇన్వెస్టర్లకు, ఎల్ఐసీ మార్కెట్ లీడర్‌గా పెద్దఎత్తున వృద్ధి సాధించే అవకాశాలు కొనసాగుతాయని, వారి పెట్టుబడి వృద్ధి కోసం సహనంగా వేచి ఉండాలని అవగాహన కల్పించాలి. కేవలం వాటాదారుల లాభాలకే పరిమితం కాకుండా విశాల సమాజ ప్రయోజనాల కోసం ఎల్ఐసీ పని చేసేలా ప్రచారోద్యమాన్ని కొనసాగించాలి. పరిశ్రమలో ఐక్యత కోసం మాత్రమే పరిమితం కాక, విశాల కార్మికవర్గ ఐక్యత నిర్మాణం కోసం పనిచేయాలి. పాలక వర్గాల మతతత్వ, భాషాతత్వ పోకడలను... కార్మిక చట్టాల మార్పుల వంటి విధానాలను తిప్పికొట్టేందుకు కృషి చేయాలి. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ లక్ష్య సాధనకు పునరంకితమవ్వడం దేశ వ్యాప్త ఇన్సూరెన్స్ ఉద్యోగుల కర్తవ్యం.




# ప్రెగ్నెన్సీకి రైట్ టైమ్.. తుది నిర్ణయం అమ్మాయిదేనా ?

సెలబ్రిటీ కపుల్ ఆలియా-రణబీర్ ప్రెగ్నెన్సీ న్యూస్‌పై మిక్స్‌డ్ కామెంట్స్ వినిపించాయి. ఆనందం, ఆశ్చర్యం, అవిశ్వాసం, షాక్.. ఇలా ఒక్కొక్కరు ఒక్కోలా స్పందించారు. ఏంటి! పెళ్లయ్యి రెండు నెలలు కూడా కాలేదు. అప్పుడే గర్భం ఎలా వచ్చింది? పెళ్లికి ముందే శృంగారంలో పాల్గొన్నారా ఏంటి? ఇది నిజమేనా లేక మూవీ ప్రమోషనల్ స్టంట్ ఏమైనా ప్లాన్ చేశారా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. ఇక మనవడి కోసం తహతహలాడుతున్న అత్తమామల భావోద్వేగాల గురించి చెప్పక్కర్లేదు. ఇదిలా ఉంటే.. యువ జంటలు పిల్లలకు తల్లిదండ్రులుగా మారకుండా పెట్స్, ప్లాంట్స్‌కు పేరెంట్స్‌గా మిగిలిపోతున్న పరిస్థితులపైనా బోలెడన్ని సెటైర్స్ పేలాయి. అయితే, ఇదంతా కాస్త ఫన్నీగా అనిపించినా.. 'గర్భం' అనేది ఏదో ఒకవిధంగా ఇతరులకు ఎంటర్‌టైన్మెంట్‌గా మారుతుంది. అంతేకాదు 'ప్రెగ్నెన్సీ' పూర్తిగా ఆ జంట చాయిస్ కాగా.. ఈ విషయంపై బయటి ప్రపంచం ఎలాంటి డిస్కషన్ పెడుతుంది? ఎలా కించపరుస్తుంది? అనే విషయాలు చూద్దాం.

మనం ఒక వింత ప్రపంచంలో నివసిస్తున్నాం. కనీసం అబార్షన్ చేసుకునే హక్కును కోల్పోయిన ప్రాంతాలు గల భూమిపై బతుకుతున్నాం. ఇక ఆలియా-రణబీర్ పేరెంట్స్ కాబోతున్నారన్న వార్త తెలిశాక.. కొందరు రణబీర్‌ను సూపర్ హీరోతో పోలుస్తూ కామెంట్ చేశారు. 'క్విక్ డెలివరీ' మీమ్స్‌తో రచ్చరచ్చ చేశారు. ఇక ప్రముఖ కండోమ్ బ్రాండ్ అయితే ఈ మ్యాటర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రణాళిక లేని గర్భాలను నిరోధించేందుకు తమను ఫాలో అయితే బాగుండేదని ప్రచారం చేసుకుంది. ఓ వైపు మీడియా గందరగోళానికి గురైతే.. మరోవైపు ఇండస్ట్రీ ప్రముఖులు ఎలా రియాక్ట్ కావాలో తేల్చుకోలేకపోయారు. ఇక టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విషయానికొస్తే.. '50 ఏళ్ల వయసులో తండ్రి అయ్యాడు.. తాత అయిన తర్వాత నాన్నగా మారాడు.. మనవడికి పోటీగా కొడుకును దింపాడు' అంటూ పిచ్చి రాతలు రాశారు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తమ ఏకైక కుమారుడికి వివాహమై ఆరేళ్లయినా ఇంకా తమకు మనవడిని ఇవ్వలేదంటూ దావా వేసిన ఒక వ్యక్తి తల్లిదండ్రులు అతని నుంచి రూ. 50 మిలియన్ డాలర్లు డిమాండ్ చేశారు. ఇదంతా చూస్తుంటే.. కపుల్స్ తీసుకునే ప్రైవసీ డెసిషన్ అనేది ఇతరుల బిజినెస్‌గా మారిపోతున్నట్లు స్పష్టమవుతోంది.

ఈ విషయంలో మహిళకు స్వేచ్ఛ ఇవ్వాలి. ఒక స్త్రీ తన సొంత శరీరంపై పూర్తి హక్కు కలిగి ఉండాలి. గర్భం దాల్చడం, పేరెంట్‌హుడ్‌ను ఆలస్యం చేయాలనుకోవడం, కుటుంబ నిర్ణయానికి కట్టుబడకపోవడం, మెడికల్ రీజన్స్‌తో వాయిదా వేయాలనుకోవడం, ఆర్థిక లేదా చుట్టూఉన్న పరిస్థితుల కారణంగా ప్రెగ్నెన్సీకి దూరంగా ఉండటం అనేది 'పూర్తిగా ఆమె చాయిస్' అని చెబుతున్నారు నిపుణులు. కానీ 'గర్భధారణకు సరైన సమయం ఏంటి?' అనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ఒక అమ్మాయి నిర్ణీత సంఖ్యలో అండాలను ఉత్పత్తి చేస్తుంది. కొంత కాలం తర్వాత ఈ సంఖ్య క్రమంగా తగ్గుతుంటుంది. ఇక స్త్రీ సంతానోత్పత్తి సామర్థ్యం 20 ఏళ్ల వయసులో అత్యధికంగా ఉండి, 35 ఏళ్ల తర్వాత క్షీణించడం ప్రారంభమవుతుంది. వయసు పెరుగుతుంటే అండాల సంఖ్య తగ్గిపోతుందనే భయం, బాధతోనే పెద్దలు ఈ చర్చపై రచ్చ చేస్తుండగా.. వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేయడంలో లేదా తగ్గించడంలో జీవనశైలి, ఆహారం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఒక మహిళ గర్భం ధరించి ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిచ్చే ఉత్తమ అవకాశాలు ఇరవై ప్రారంభంలో ఎక్కువ. ఈ సమయంలో డెలివరీ అయినవారి శరీరం 30 లేదా 40 ఏళ్ల వ్యక్తులతో పోలిస్తే.. మునుపటి ఆకృతిని సులభంగా తిరిగి పొందుతుంది. అయితే ఉద్యోగ జీవితాల్లో బిజీ అయిపోతున్న యువతులకు 'ఎగ్ ఫ్రీజింగ్' వంటి వైద్యపరమైన పురోగతులు ఎప్పుడైనా గర్భధారణను ప్లాన్ చేసుకునే అవకాశం కల్పించాయి. అందుకే ఈ విషయంలో ప్రియారిటీ లెవల్స్ ఒకరి నుంచి మరొకరికి మారుతూ ఉంటాయి. ఇక ఆలియా-రణబీర్ విషయానికొస్తే ప్రెగ్నెన్సీ కన్‌ఫర్మ్ అయింది కదా.. ఆలియా హాలీవుడ్ డెబ్యూ ఆగిపోయినట్లేనా? అనే చర్చ కూడా జరిగింది. దీనిపై బేఫిట్టింగ్ రిప్లయ్ ఇచ్చిన హీరోయిన్.. 'మనం 2022లో ఉన్నాం. ఇంకా పురాతన ఆలోచనలు మానరా? నేను మహిళను, పార్సిల్‌ను కాదు. షాట్ రెడీ అయింది నేను వెళ్తున్నా. అర్థం చేసుకోండి' అని మొహమాటం లేకుండా సమాధానం ఇచ్చింది. దాదాపు అందరు అమ్మాయిల పరిస్థితి ఇదే కాగా.. ఈ విషయంలో ఆలియా వారందరికీ ప్రాతినిధ్యం వహించినట్లుగా అనిపిస్తోంది.

ముందు చెప్పినట్లుగానే ప్రెగ్నెన్సీ అనేది పూర్తిగా కపుల్స్ చాయిస్. ముఖ్యంగా స్త్రీ స్వేచ్ఛ. ఫ్రీడమ్ కోరుకునే అమ్మాయి బిడ్డను కనేందుకు ఇష్టపడదు. మరో అమ్మాయి పెళ్లయిన నెలలోపే గర్భం దాల్చింది. ప్రతిరోజూ తన బిడ్డతో సెలబ్రేషన్స్ చేసుకుంటోంది. ఇంకో అమ్మాయి భర్త గురించి పూర్తిగా తెలియక ముందే తనతో కలిసి బిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డను ప్రేమించడం ద్వారా భర్త ప్రేమను కూడా కనుగొంది. ఇక మరొక మోడ్రన్ ఉమన్ కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు బిడ్డకు వెల్‌కమ్ చెప్పింది. పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ వరల్డ్స్‌ను మునుపెన్నడూ లేనంత మెరుగ్గా బ్యాలెన్స్ చేస్తోంది. అంటే.. 'ప్రెగ్నెన్సీకి సరైన సమయాన్ని ఎవరు నిర్ణయిస్తారు? ఏది కరెక్ట్ టైమ్?' అంటే సమాధానం లేదు. అతిగా ఆలోచించడం కంటే పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవడం మంచిదనేది ఎక్స్‌పర్ట్స్ మాట. అయితే ఏ వయసులో లేదా ఏ దశలో అయినా సరే.. తల్లయ్యాక మీ పరిపూర్ణత అవసరం నుంచి అసంపూర్ణతలను స్వీకరించడం వరకు ఎలా ఎదుగుతారో తప్పక గ్రహిస్తారు. దాన్ని సంతోషంగా స్వీకరిస్తారు.

# సాయిపల్లవికి ఇష్టమైన హీరోలు వారేనట!

టాలీవుడ్ లో హీరోయిన్ సాయి పల్లవి స్థానం ఎలాంటిదో అసలు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.డాక్టర్ కోర్సు చేసి ఓ డాన్స్ షో ద్వారా డాన్సర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన సాయిపల్లవి మలయాళ సినిమా ప్రేమమ్ ద్వారా యూత్ లో విపరీతమైన క్రేజ్ ని సొంతం చేసుకుంది. తన నటనతో ఇప్పుడు స్టార్ హీరోలకి పోటీగా అభిమానులని సంపాదించుకుంది. ఇక ఇప్పుడు ఇండస్ట్రీలో అమ్మడు ఓ లేడీ పవర్ స్టార్. మహేష్ బాబు,పవన్ కళ్యాణ్ లాంటి వాళ్లు సినీ ఇండస్ట్రీలో కేవలం కొన్నేళ్లు ఉండి యూత్ లో అలాంటి క్రేజ్ ను తెచ్చుకున్నారు.అలాగే సాయి పల్లవి కూడా వారి లాగే అతి కొద్ది టైంలోనే ఇలా స్థానాన్ని సంపాదించుకోవడం నిజంగా గ్రేట్ అనే చెప్పాలి.ఇక సాయి పల్లవి ని జనాలు చాలా ఇష్టపడడానికి ప్రధాన కారణం ఆమె స్ట్రైట్ ఫార్వాడ్ మాటలు.ఆమె ఉన్నది ఉన్నట్లే మాట్లాడుతుంది.కానీ అస్సలు ఎవ్వరి మనసును కూడా ఆమె హర్ట్ చేయదు ఇంకా నొప్పించదు. ఇక సినిమా ఫ్లాప్ అయితే రెమ్యూనరేషన్ ని వెనక్కి ఇచ్చేసే హీరోయిన్స్ ఈ రోజుల్లో ఎంత మంది ఉన్నారు .కనీసం ఫింగర్ కౌంటింగ్స్ కూడా రారు. ఇక ఆ లిస్ట్ లో అయితే సాయి పల్లవి ఫస్ట్ లో ఉంటుంది. అవతల ఉన్నది ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కానీ అసలు కథ నచ్చకపోతే నో చెప్పేసే గట్స్ ఉన్న ఆడపులి హీరోయిన్ సాయిపల్లవి.అయితే ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న ఈ న్యాచురల్ బ్యూటీ ఇండస్ట్రీలో తనకున్న బెస్ట్ ఫ్రెండ్స్ గురించి చెప్పుతూ..ఇంట్రెస్టింగ్ మ్యాటర్ ని కూడా లీక్ చేసింది. సాయి పల్లవి తెలుగులో వరుణ్ తేజ్, రానా, నాని, శర్వానంద్ ఇంకా అలాగే నాగ చైతన్య లాంటి హీరోలతో నటించినా కానీ తనకు తెలుగులో బెస్ట్ ఫ్రెండ్స్ మాత్రం రానా ఇంకా నాగ చైతన్యనే అంటూ చెప్పుకొచ్చింది. వాళ్లతో ఉంటే నాకు అస్సలు టైం తెలియదని. ఇక రానా చాలా మంచి అబ్బాయి అని..విరాట పర్వం సినిమా చేసే టైంలో తనకు ఎంతో హెల్ప్ చేశాడని చెప్పుకొచ్చిన సాయి పల్లవి..తన పట్ల చైతు చాలా కేరింగ్ గా ఉంటాడంటూ కూడా ఇంట్రెస్టింగ్ మ్యాటర్ లీక్ చేసింది. వీరిద్దరితో ఉంటే ఒకే ఫ్యామిలీ అనే ఫీలింగ్ ఉంటుందని హీరోయిన్ సాయి పల్లవి పేర్కొంది.

# పోలీసులకు కంప్లైంట్ చేసిన పవిత్ర!

ఇక పవిత్రా లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.తెలుగు ప్రేక్షకులకు నటి పవిత్రా లోకేష్ బాగా సుపరిచితురాలు. ఎన్నో విజయవంతమైన తెలుగు సినిమాల్లో ఆమె నటించారు. తెలుగులో మంచి నటిగా పవిత్రా లోకేష్‌కు మంచి పేరు ఉంది.తెలుగులో పలు స్టార్ హీరోల ఇంకా హీరోయిన్ల తల్లి పాత్రల్లో ఆమె నటించి తన సహజమైన నటనతో ఎంతగానో ఆకట్టుకున్నారు.అయితే సినిమాల్లో కంటే కూడా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలతో ఈ మధ్య ఆమె పేరు వార్తల్లో చాలా ఎక్కువ వినిపించింది. ఇక ఈ నేపథ్యంలో పోలీసులకు ఆమె కంప్లైంట్ చేయడం చర్చనీయాంశం అయ్యింది.సోషల్ మీడియాలో తన పేరు మీద ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేయడంతో పాటు తన పరువుకు భంగం కలిగించేలా అనేక రకాల పోస్టులు చేస్తున్నారని కర్ణాటకలోని మైసూర్‌లో సైబర్ క్రైమ్ పోలీసులకు పవిత్రా లోకేష్ కంప్లైంట్ చేశారు. ఇక అలాగే, తన గురించి కూడా అనేక రకాల తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆవిడ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇన్వెస్టిగేషన్ చేయడం స్టార్ట్ చేశారు.ఇక ప్రముఖ తెలుగు నటుడు ఇంకా అలాగే విజయ నిర్మల కుమారుడు అయిన నరేష్‌ను పవిత్రా లోకేష్ రహస్యంగా వివాహం చేసుకున్నారని కొంత మంది ఇంకా అలాగే వాళ్లిద్దరూ సహ జీవనం చేస్తున్నారని మరి కొంత మంది సోషల్ మీడియాలో అనేక రకాల పోస్టులు చేస్తున్నారు. తన వ్యక్తిగత జీవితం గురించి ఎవరికి తోచింది వారు రకరకాల పోస్టులు చేస్తుండటంతో ఈ విధంగా పవిత్రా లోకేష్ స్పందించారు.నరేష్ ఇంకా పవిత్రా లోకేష్ పెళ్లి విషయం కన్నడనాట కూడా పెద్ద హాట్ టాపిక్ అయ్యింది.ఇందుకు ఆమె కన్నడలో సినిమాలు చేయడంతో పాటు ఆమె తండ్రి లోకేష్ కన్నడ నటుడు కావడం కూడా అందుకు ఒక కారణం.ఇటీవల వయనాడ్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కార్యాయలంపై దాడి జరగ్గా...

# పక్కా కమర్షియల్‌లో అతి పెద్ద మైనస్ ఇదే?

పక్కా కమర్షియల్ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు ఆరడుగుల బుల్లెట్ గోపిచంద్. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా నేడు రిలీజ్ అయింది.రాశీ ఖన్నా హీరోయిన్. సత్యరాజ్, అనసూయ, రావు రమేశ్ తదితరులు కీలక పాత్రలో నటించారు.. సినిమా ట్రైలర్, టీజర్, పాటలు చూస్తే కూడా అదే అనిపిస్తోంది.అడ్వాన్స్ బుకింగ్స్ లో పక్కా కమర్షియల్ సినిమా రికార్డులు క్రియేట్ చేసింది. గీతా ఆర్ట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సినిమా నిడివి 152 నిమిషాల 8 సెకన్లు ఉండనుంది. ఈ సినిమాలో గోపిచంద్ తో పాటు హీరోయిన్ రాశిఖన్నా కూడా లాయర్ గా కనిపించనుంది. మారుతీ తనకంటూ ఒక స్టైల్ ని ఏర్పరుచుకున్నారు, ఎందుకంటే అతని అతిపెద్ద వెన్నెముక అతని కామెడీ అని మనందరికీ తెలుసు, అతను ఏ జానర్‌లో అయినా కామెడీని బాగా మిళితం చేసాడు, కానీ పక్కా కమర్షియల్‌లో కామెడీ ఉన్నప్పటికీ మారుతీ చిత్రంలా అనిపించలేదు,' అయితే మనం ఇంతవరకు మారుతీ సినిమాల్లో యాక్షన్ చూడలేదు కానీ పక్కా కమర్షియల్‌లో చాలా యాక్షన్ ఉంది.రామ్‌చంద్‌గా గోపీచంద్ బాగానే చేసాడు, ఫుల్ లెంగ్త్ కామెడీలో కనిపించి చాలా రోజులైంది, అయితే లౌక్యం తరహా బాడీ లాంగ్వేజ్, కామెడీ టైమింగ్‌ని గుర్తుకు తెచ్చినా కామెడీ సన్నివేశాలు చేస్తున్నప్పుడు మాత్రం బాగానే చేసాడు. ఝాన్సీగా రాశి కన్న ఫర్వాలేదు, ప్రతి రోజు పండగేలో ఇదే టెంప్లేట్‌తో ఆమెను మనం చూశాము, కానీ ఆమె తన పాత్రలో చాలా బాగా చేసింది మరియు రావు రమేష్ ఎప్పటిలాగే, తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో అద్భుతంగా చేసాడు, సత్యరాజ్. అతని పాత్ర మేరకు బాగానే చేసాడు మరియు మిగిలిన నటీనటులు తమ వంతు కృషి చేసారు. టెక్నికల్‌గా పక్కా కమర్షియల్ మారుతీ కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది, ఎందుకంటే కర్మ్ చావ్లా సినిమాటోగ్రఫీ అత్యున్నత స్థాయిలో ఉంటుంది జేక్స్ బిజోయ్ పాటలు సరైన స్థాయిలో లేవు.అంతే కాదు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగుంది.సినిమాకు మ్యుజిక్ మంచి హిట్ టాక్ ను అందుకుంది. మిగిలిన సాంకేతిక విభాగాలు బాగా చేసాయి.ఓవర్ ఆల్ గా సినిమా బాగుంది.

# వర్మపై నెటిజన్స్ షాకింగ్ కామెంట్స్..

కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్ గా రెడ్డి మిగిలిన రాంగోపాల్ వర్మ గురించి పరిచయం పెద్దగా అవసరం లేదు.సినీ ఇండస్ట్రీలో వర్మ ఏం చేసినా చాలా ప్రత్యేకత ఉంటుంది అని అందరూ అంటూ ఉంటారు. ఇక తాజాగా కొండ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈయన.. సినిమా విడుదలైన తర్వాత 1,2 రోజులకే మినహాయించి ఈ సినిమా గురించి చర్చించుకున్న దాఖలాలూ లేవు. ముందుగా కొండ సినిమా గురించి వచ్చే ఫలితాన్ని కూడా ప్రేక్షకులు ముందుగానే ఊహించారు. కాబట్టి థియేటర్లో వై పే వెళ్లడం మానేశారు. ఈ సినిమా విడుదలకు ముందు వర్మ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. కానీ విడుదల తర్వాత ఈయన అడ్రస్ లేకుండా పోయాడని చెప్పవచ్చు. ఇకపోతే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మిగిలిన రాంగోపాల్ వర్మ ఈమధ్య కాలంలో బూతు సినిమాలు చేసి వాటిని ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే.. ముఖ్యంగా అమ్మాయిలను వారి అందాన్ని ,ఫిజిక్ ను ఆకాశానికి ఎత్తేస్తూ మాట్లాడుతూ అమ్మాయిల గురించి అందరూ మాట్లాడుకునేలా చేస్తూ ఉంటాడు. ఇటీవల వర్మ సినిమాల ద్వారా తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ అప్సరరాణి.. ఇక ఈమెతో వరుసగా రెండు మూడు ప్రాజెక్టులను చేసిన వర్మ ఆమె అందం గురించి ఎక్కువగా పొగుడుతూ ఆమెను సినిమాలలో బాగా ఎక్స్పోజ్ చేయించి చూపిస్తూ ఉంటాడు. అంతేకాదు ఇంత అందం నేను ఇన్నాళ్లు ఎందుకు చూడలేదు అంటూ ఆమెను తెగ పొసిడేసాడు. కానీ ఇది విన్న నెటిజెన్లు మాత్రం బాబోయ్ కాస్త ఓవర్ అయింది వర్మ తగ్గిస్తే బాగుంటుంది అంటూ వివిధ రకాల మీమ్స్ ఆయనపై ట్రోల్ అయ్యాయి. ఈ దాడి ఘటనను ఖండించిన సిపిఎం నేతలు.. నిరసనలు చేపట్టారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పనేనని నేతలు విమర్శించారు. కార్యకర్తలు సంయమనం పాటించాలని ఎల్‌డిఎఫ్ కన్వీనర్, సిపిఎం నేత ఇపి జయరాజన్ విజ్ఞప్తి చేశారు. కాగా, ఎకె గోపాలన్ సెంటర్ కార్యాలయంపై దాడి జరగడం ఇది మూడోసారి.

# వాట్సాప్ గ్రూప్ నుంచి 'సైలెంట్ ఎగ్జిట్'

పాపులర్ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌లో కొత్తగా ఇంట్రెస్టింగ్ ఫీచర్ రాబోతుంది. ఇది యూజర్ల వాట్సాప్ అకౌంట్‌లోని లెక్కకు మించిన గ్రూపుల నుంచి సైలెంట్‌గా ఎగ్జిట్ అయ్యే అవకాశాన్ని అందించనుంది.నిజానికి చాలావరకు గ్రూప్స్‌లో యూజర్లు తమ ప్రమేయం లేకుండానే యాడ్ చేయబడతారు. మొహమాటానికో లేదా ఎగ్జిట్ అయితే గ్రూప్ మొత్తం తెలిసిపోతుందన్న కారణంతోనో అందులోనే ఉండిపోతారు. దీనికి పరిష్కారంగానే వాట్సాప్ ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. ఈ ఫీచర్ ద్వారా యూజర్ ఏదైనా వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయితే ఆ విషయం తనకు, గ్రూపు అడ్మిన్‌కు మాత్రమే తెలిసే వీలుంటుంది. అంటే గ్రూప్ నుంచి సైలెంట్‌గా ఎగ్జిట్ అయిపోవచ్చన్న మాట. వాట్సాప్ ఫ్యూచర్ అప్‌డేట్‌లో ఈ ఫీచర్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ఔఎమ్ఖఅటశీ తెలిపింది. ప్రస్తుతం ఆ కొత్త ఫీచర్ డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉందని నివేదించింది. ఇంకా బీటా టెస్టర్‌లకు అందుబాటులో రాలేదు. కాగా దీనితో పాటు మరికొన్ని ఇంట్రెస్టింగ్ ఫీచర్స్ కూడా రాబోతున్నట్లు పేర్కొంది. ఎవరి అకౌంట్‌నైనా వాట్సాప్ నిషేధిస్తే, యూజర్లు కొన్ని వివరాలను సమర్పిస్తూ ప్లాట్‌ఫామ్‌కు అప్పీల్ చేయొచ్చు. సదరు వివరాలను ప్లాట్‌ఫామ్ ద్వారా క్రాస్ చెక్ చేస్తారు. ఒకరి ఖాతాను బ్యాన్ చేయడానికి వాట్సాప్ చట్టబద్ధమైన కారణాన్ని కనుగొనకపోతే ఖాతా పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచి డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉన్న మరో ఫీచర్ కోసం యూజర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ న్యూ ఫీచర్‌లో భాగంగా గ్రూప్ వీడియోల కోసం అవతార్స్‌ను అనుమతించవచ్చు. ఈ అవతార్స్ మెమోజీ లేదా బిట్‌మోజీలా ఉండే అవకాశాలున్నాయి.

# వరి ఊకతో 'వుడ్' ఉత్పత్తి.. 20 వేల చెట్లకు లాభం!

చెన్నయ్‌కి చెందిన 'ఇండోవుడ్ ఎన్ఎఫ్‌సీ' వెంచర్.. వరి ఊకను ఉపయోగించి పర్యావరణానుకూల కలపను రూపొందిస్తోంది. పేరుకుపోయిన ఊక నిల్వలను కాల్చే సమస్యను పరిష్కరించడమే కాకుండా ఫర్నిచర్ తయారీ కోసం చెట్లు నరికివేతకు గురవకుండా కాపాడుతోంది.పర్యావరణ ప్రేమికుడైన చెన్నయ్ వ్యాపారవేత్త బీఎల్ బెంగానీ.. వాతావరణ మార్పుల గురించి ఆందోళన పడేవాడు. తన వంతుగా ప్రకృతికి ఏదైనా చేయాలని నిత్యం తపించేవాడు. ఈ క్రమంలోనే చెట్ల నరికివేత సమస్యను కొంతలో కొంతైనా తగ్గించేందుకు ఒక కొత్త ఆలోచనతో ముందుకొచ్చాడు. ప్లైవుడ్ స్థానంలో వరి ఊకతో తయారు చేసిన జీరో-వుడ్ బోర్డును అభివృద్ధి చేసేందుకు లక్షలు రూపాయలతో పాటు రెండేళ్ల సమయాన్ని వెచ్చించాడు. ఈ మేరకు 2019లో ఇండోవుడ్ చీఖీజ (నేచురల్ ఫైబర్ కాంపోజిట్ బోర్డ్)ని ప్రారంభించాడు. ఈ ఉత్పత్తి టెర్మైట్ ప్రూఫ్, వాటర్‌ప్రూఫ్, ఫ్లేమ్ రిటార్డెంట్, 100% రీసైకిల్ చేయగలదని.. ఏ పద్ధతిలోనైనా ఆకృతులు చేయొచ్చని ఆయన చెప్పారు. ఇది కలపను వరి పొట్టుతో పాటు ఖనిజాలు, పీవీసీ రెసిన్, ఇతర భాగాలతో భర్తీ చేస్తుంది. జపాన్, దక్షిణ కొరియా నుంచి పీవీసీ రెసిన్ దిగుమతి అవుతుంది. బెంగాని కెరీర్ 80వ దశకంలో ఓ ప్లైవుడ్ దుకాణంలో మొదలైంది. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే ఆయన 'యూనిప్లై ఇండస్ట్రీస్' పేరుతో ఓ కంపెనీ ప్రారంభించగా అది 1996లో బాంబే స్టాక్ ఎక్స్‌చేంజ్‌లో లిస్ట్ కావడం విశేషం

# సిఐటియు ఆధ్వర్యంలో...

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 19,ఇంద్రప్రభ : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో....సిఐటియు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను స్థానిక వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సమాజంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసి, ఎంతో పోరాడారని కొనియాడారు. కార్మిక వర్గానికి, కష్టజీవులకు సరైన వేతనాలు అందేలా చూడడంలో.... కనీస వేతనాల చట్టాలు, కార్మిక చట్టాల అమలుకై ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రస్తుత తరుణంలో సిఐటియు తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల కనీస వేతనాల అమలుకై, అనేక పోరాటాలు చేస్తున్నామని, సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సిపిఎం వేములవాడ పట్టణ కార్యదర్శి ముక్తికాంతం అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు సావనపల్లి శ్రీనివాస్, కీసర శ్రీనివాస్, బొట్టు



శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్, పిట్టల శంకర్, సిహెచ్ అనిల్, నిమ్మచెట్టి రాజశేఖర్, జంగా రాజు, తదితర కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన సర్పంచ్

### మేడ రాజయ్య పై చర్య తీసుకోవాలి




(ఇంద్రప్రభ)మంథని, మే 19 :మంథని మండలం గోపాలపూర్ సర్పంచ్ మేడ రాజయ్య తనపై దాడికి పాల్పడ్డాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు మేడ విజయ మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన అత్తమామలు సంపాదించిన వ్యవసాయ భూమికి సంబంధించి కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని, ఈ విషయమై మంథని కోర్టులో కేసు కూడా నడుస్తోందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని గోపాలపూర్ గ్రామ సర్పంచ్ మేడ రాజయ్య తనపై కక్ష పెంచుకున్నాడని ఆరోపించింది. తాను ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మేడ రాజయ్య తన ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ ఇంట్లోకి ప్రవేశించాడని తెలిపింది. అనంతరం తన వెంట తెచ్చుకున్న కర్రతో దాడి చేసి ఎడమ భుజం, ఎడమ చేతి భాగం, పక్కటెముకల వద్ద గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాకుండా గొంతు పట్టుకుని చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించింది. అడ్డు వచ్చిన వారిపైనా మేడ రాజయ్య, అతని భార్య ఓదమ్మ, కుమారుడు సత్యనారాయణ దుర్భాషలాడుతూ దాడికి దిగేందుకు ప్రయత్నించినట్లు బాధితురాలు తెలిపింది. తనపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితురాలు మంథని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీలుగు విత్తనాలు పంపిణీ



ఇంద్ర ప్రభ జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తోట నరేష్ మే19పెగడపల్లి రైతు వేదికలో ఖరీఫ్ సీజన్లో విత్తనాలకు ముందు వేసి కలియ దున్నే జీలుగా విత్తనాలను ఏవో శ్రీకాంత్ తో కలిసి పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ చైర్మన్ మాట్లాడుతూజన్మముజీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వీటి ద్వారా నత్రజని భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని అన్నారు ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి నాయకులు పురుషోత్తం అనిల్ గౌడ్ ముదిగంటి పవన్ రెడ్డి సంధి మల్లారెడ్డి రాజేందర్ ఆరెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

## అసైన్డ్ భూముల ఆక్రమణలపై

## చర్యలు తీసుకోవాలి : జింక శ్రీధర్




రాజన్న సిరిసిల్ల, మే 19, ఇంద్రప్రభ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ మరియు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో దళిత, గిరిజన నిరుపేద అర్హులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, ముష్టిపల్లిలోని సర్వే నంబర్ 51లో సుమారుగా రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదుపై అధికారులు చేసిన విచారణను ప్రజలకు తెలుపాలని కోరుతూ, మరియు తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి స్థానికేతరులైన సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయి ఉండడం 1977 చట్టం నిబంధనలకు వ్యతిరేకమని అన్నారు. అసైన్డ్ భూమి స్థానిక దళిత గిరిజన నిరుపేద అర్హులకు ప్రభుత్వం అందించాలని చట్టాలు సూచిస్తున్నప్పటికీ చట్ట వ్యతిరేకంగా స్థానికేతరులు అసైన్డ్ భూమిని ఆక్రమించడంపై అధికారులు విచారణ జరిపి దళిత గిరిజన అర్హులైన నిరుపేద ప్రజలకు అందించాలని అధికారులను కోరారు. బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, బహుజన సేన గౌరవ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్, యంగ్ మ్యాన్ అంబేద్కర్ రిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమండ్ల శ్రీకాంత్, పడిగె మహేష్, సిరిగిరి రాము, సుంకపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కవితక్కపై తప్పుడు ఆరోపణలు

## చేస్తే సహించం

## టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన)

## నాయకుడు మ్యాక వినోద్ హెచ్చరిక



గంగాధర, మే 19 (ఇంద్ర ప్రభ ) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు సోమవారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురించి లిక్కర్ స్కాం, సారా దందా అంశాలపై చేసిన వ్యాఖ్యలపై మంగళవారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు మ్యాక వినోద్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగినట్లు ప్రచారం చేసిన లిక్కర్ స్కాం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యలలో భాగమని ఆరోపించారు. తెలంగాణలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అలాగే ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం ఈడీ, సీబీఐ సంస్థలను ఉపయోగించి తప్పుడు కేసులు నమోదు చేసిందని విమర్శించారు. ముఖ్యంగా కల్వకుంట్ల కవితని లక్ష్యంగా చేసుకుని అనేక ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి సుదీర్ఘ విచారణ అనంతరం 2026 ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కవితతో పాటు మరో 23 మందిపై ఈడీ, సీబీఐ నమోదు చేసిన అభియోగాలను కొట్టివేస్తూ కేసును మూసివేసిందని తెలిపారు. దీంతో కవిత పూర్తిగా నిర్దోషిగా బయటపడ్డారని పేర్కొన్నారు. అయినప్పటికీ కొందరు రాజకీయ నాయకులు మరియు బీజేపీ నేతలు ఇంకా కవిత పేరును లాగుతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇన్నాళు సహనంతో ఉన్నామని, ఇకపై ఎవరు ఆధారాలు లేకుండా కవితక్కగురించి అవమానకర వ్యాఖ్యలు చేసినా టీఆర్ఎస్ పార్టీ తరఫున గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. కవితక్క గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా, బాధ్యతతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సుంకేపాక రమేష్, బొడ్డు రాజేందర్, కొత్తపల్లి తిరుపతి, బుసవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు

## సల్ల ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ



గంగాధర, మే 18 (ఇంద్ర ప్రభ ) : కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి గ్రామాల పరిధిలో హనుమాన్ కాలువ మరియు జెనిగాల కుంట వద్ద సుమారు 200 మంది కూలీలతో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా సోమవారం కూలీలకు మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ ప్రత్యేకంగా ముందుకు వచ్చి కూలీలకు సల్ల ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో తీవ్ర ఎండల మధ్య కష్టపడి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు అవసరమైన తాగునీరు, చల్లని పానీయాలు అందించేందుకు స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోల అశోక్, రేగుల భార్గవ్, ఏడుమ్యాకల అనిల్, పొన్నం గంగరాజు, గుడి రమణ రెడ్డి, సాయి నవీన్, బన్నీ, శివా, వంశీ, ఫీల్డ్ అసిస్టెంట్లు చిలువెరి రేణుక, గడ్డం రమాదేవి, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



ఇంద్ర ప్రభ జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తోట నరేష్ మే 19 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ తాసిల్దార్ నిజాముద్దీన్ డిసిఓ మనోజ్ కుమార్ ఆర్ఐ శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ముదిగంటి పవన్ రెడ్డి అనిల్ గౌడ్ పురుషోత్తం స్వామి తదితరులు పాల్గొన్నారు

## కోఆప్షన్‌లోపటేల్ పట్టు

## 3 స్థానాలు బీజేపీ ఖాతాలోకి



ఆదిలాబాద్ -ఇంద్రప్రభ ప్రతినిధి: ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల్లో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తన రాజకీయ పట్టు మరోసారి నిరూపించుకున్నారు. ఈ రోజు నిర్వహించిన ఎన్నికల్లో నాలుగు కోఆప్షన్ స్థానాల్లో మూడు స్థానాలు బీజేపీ మద్దతుదారుల ఖాతాలోకి వెళ్లడంతో మున్సిపల్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. చైర్మన్ వర్గం వ్యూహం సక్సెస్ కావడంతో ఎమ్మెల్యే పటేల్ ఆధిపత్యం స్పష్టమైంది. గతంలో కోఆప్షన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ కౌన్సిలర్‌ను తప్పుదోవ పట్టించారన్న ఆరోపణలతో ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈసారి ఎన్నికలను అధికార, ప్రతిపక్ష వర్గాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఆరుగురు బీజేపీ కౌన్సిలర్లు,ఏడుగురు ఇండిపెండెంట్ సభ్యులు హాజరయ్యారు. ఎక్స్‌అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఎంఐఎం సభ్యులు గైర్హాజరు కావడంతో ఎన్నిక ఏకపక్షంగా మారింది. కోఆప్షన్ స్థానాలను దక్కించుకునేందుకు ఎంఐఎం చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి నేతృత్వంలో కౌన్సిలర్లు హైకోర్టును ఆశ్రయించగా ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముగ్గురు సభ్యుల ఎంపికకోఆప్షన్ సభ్యులుగా తోట లింగురాం,ముజీబ్ అహ్మద్, అల్లకొండ కవిత ఎన్నికయ్యారు. తోట లింగురాం, ముజీబ్ అహ్మద్ గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లుగా పనిచేయగా, అల్లకొండ కవిత మాజీ కౌన్సిలర్‌గా సేవలందించారు. ఎన్నికైన సభ్యులకు సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కమిషనర్ లింగయ్య నియామక పత్రాలు అందజేశారు.

## అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలపై

## పోలీస్,ఎక్సైజ్ సంయుక్త దాడులు

## 30 గుడుంబా తయారీ స్థావరాలపై

## దాడులు చేసి 2500 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం




చెన్నూర్ ఇంద్రప్రభ మే 19 : చెన్నూర్ పరిధిలో అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలను అరికట్టేందుకు ఈ రోజు నీల్వాయి ఎస్సై ఆధ్వర్యంలో,చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ గారి సమక్షంలో,చెన్నూర్ మరియు బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్సైలు, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బుయ్యారం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన 30 గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. అక్కడ నిల్వ ఉంచిన సుమారు 2500 లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకం (గుడుంబా పానకం)ను 25 డ్రమ్‌లలో స్వాధీనం చేసుకుని సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు. అనంతరం సీఐ గ్రామస్థులతో సమావేశమై అక్రమంగా గుడుంబా తయారీ,విక్రయం చేయడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గుడుంబా తయారీ లేదా విక్రయంలో ఎవరైనా పాల్గొన్నట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ, వినియోగానికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్,ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది సుమారు 40 మంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



ఇంద్ర ప్రభ జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తోట నరేష్ మే19 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి నందగిరి ఐతుపల్లి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచులతో కలిసి సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని సంబంధిత కొనుగోలు నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి స్థానిక సర్పంచులు బలరాం రెడ్డి మేకల అంజమ్మ మల్లయ్య ధనియాల రజిత సురేష్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్ తప్ప లావణ్య గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి నాయకులు ఆరెల్లి స్వామి ముదుగంటి పవన్ రెడ్డి ఉప సర్పంచ్ పెంటల తిరుపతి నందగిరి సీఈవో రవీందర్ రెడ్డి సిసి తిరుపతి రైతులు పాల్గొన్నారు

## నేడు మెడికల్ షాపు ల బంద్



చెన్నూర్ ఇంద్రప్రభ మే 19 : చెన్నూర్ ఆన్ లైన్ లో మెడిసిన్ అమ్మకాలకు వ్యతిరేకంగా బుధవారం మెడికల్ షాపులను బంద్ చేస్తున్నట్లు కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బుద్దరపు ప్రకాశ్, బండారి లక్ష్మణ్ లు తెలిపారు. బంద్ కు సహకరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ సనత్ కుమార్, సీఐ బన్సిలాల్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు ఆన్ లైన్ మందుల పై భారీగా డిస్కౌంట్లు ఇస్తుందన్నారు. దీంతో తాము నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు బుధవారం నిర్వహిస్తున్న బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో మెడికల్ షాపుల యాజమానులు పాల్గొన్నారు.

# జిల్లా ఒకటి.. అసెంబ్లీ మరోటి.. పార్లమెంట్ ఇంకోటి..!

## పరిపాలనా గందరగోళంలో చిక్కుకున్న చేర్యాల అభివృద్ధి

## ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం.. నిధుల కేటాయింపులో అయోమయం..

## సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు

ఇంద్రప్రభ చేర్యాల మే 19:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత గ్రామీణ ప్రాంతాలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాల ఏర్పాటు చేపట్టిన ప్రభుత్వం,పరిపాలనలో పారదర్శకత,వేగవంతమైన సేవలు,ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగింది.అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ పరిపాలనా విభజనలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా ప్రజలకు కొత్త ఇబ్బందులను సృష్టించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.అలాంటి ప్రాంతాల్లో చేర్యాల ప్రధానంగా నిలుస్తోంది.చారిత్రక ప్రాధాన్యం,సాంస్కృతిక వారసత్వం,వాణిజ్య కేంద్రంగా గుర్తింపు,భౌగోళికంగా కీలక స్థానం ఉన్నప్పటికీ చేర్యాల ప్రాంతం అభివృద్ధి విషయంలో ఇంకా వెనుకబడిపోయిందనే భావన స్థానికుల్లో పెరుగుతోంది.ప్రభుత్వ పరిపాలనా విభజనల్లో చేర్యాల ప్రాంతం వేర్వేరు వ్యవస్థల మధ్య చిక్కుకుపోవడం వల్ల అభివృద్ధి పనులు సరిగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం చేర్యాల మండలం జిల్లా పరంగా సిద్దిపేట జిల్లాలో ఉండగా,అసెంబ్లీ పరంగా మాత్రం జనగామ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతోంది.రెవెన్యూ పరిపాలన హుస్నాబాద్ డివిజన్ ఆధీనంలో ఉండటం,పార్లమెంట్ పరంగా భువనగిరి లోక్‌సభ పరిధిలో చేరడం వల్ల ప్రజలకు స్పష్టమైన పరిపాలనా దిశ కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు.ఎవరి పరిధిలో చేర్యాల..? ప్రజల్లో అయోమయం స్థానిక ప్రజల మాటల్లో చెప్పాలంటే"చేర్యాల ఏ శాఖ పరిధిలో ఉందో అధికారులకు కూడా పూర్తిగా స్పష్టత లేదనే పరిస్థితి"నెలకొంది.జిల్లా పరంగా ఒకచోట,అసెంబ్లీ పరంగా మరోచోట,రెవెన్యూ పరంగా ఇంకోచోట,పార్లమెంట్ పరంగా వేరే ప్రాంతంలో ఉండటం వల్ల ప్రజల సమస్యలు మధ్యలోనే నిలిచిపోతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా ప్రజలు అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు.తాగునీటి సమస్యల కోసం ఒక అధికారిని సంప్రదిస్తే అది మున్సిపల్ పరిధి అంటున్నారని,రోడ్ల సమస్యలపై మాట్లాడితే అది జిల్లా లేదా అసెంబ్లీ పరిధి అంటూ ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టేస్తున్నారని ప్రజలు అంటున్నారు.భూసంబంధిత సమస్యలు,పట్టాదారు పాసుబుక్కు,రైతు బంధు,సాగునీటి సమస్యలు,కాలువల నిర్మాణం,మురుగు నీటి పారుదల వంటి అంశాల్లో కూడా స్పష్టమైన సమన్వయం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం చేర్యాల ప్రాంతంలో అభివృద్ధి పనులు చాలా వరకు నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అంతర్గత రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ,ట్రాఫిక్ నియంత్రణ,బస్టాండ్ అభివృద్ధి,మార్కెట్ యార్డ్ సదుపాయాలు,పార్కుల నిర్మాణం,ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి వంటి అంశాల్లో సరైన ప్రణాళిక కనిపించడం లేదని అంటున్నారు.కొన్ని రహదారులు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక దెబ్బతిన్నాయని,వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.కొన్ని కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రమై దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొంటున్నారు.ముఖ్యంగా వర్షాకాలం సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలుగుతోందని రైతులు చెబుతున్నారు.అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు కూడా సకాలంలో చేరలేని పరిస్థితులు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిధుల కేటాయింపులో స్పష్టత లేకపోవడం ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసే నిధుల విషయంలో కూడా చేర్యాల ప్రాంతం నష్టపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.జిల్లా,అసెంబ్లీ,పార్లమెంట్ పరంగా వేర్వేరు పరిపాలనా వ్యవస్థల్లో ఉండటం వల్ల ఏ అభివృద్ధి పనికి ఎవరు నిధులు కేటాయించాలి అనే అంశంలో స్పష్టత లేకుండా పోతోందని స్థానిక నాయకులు చెబుతున్నారు.కొన్ని అభివృద్ధి ప్రతిపాదనలు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరుగుతూనే నెలలు,సంవత్సరాలు గడుస్తున్నాయని,ఫలితంగా పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోతున్నాయని అంటున్నారు.కొన్నిసార్లు టెండర్లు పూర్తయినా నిధుల విడుదల ఆలస్యమవడంతో పనులు మధ్యలోనే ఆగిపోతున్నాయని ఆరోపిస్తున్నారు.యువత ఉపాధి కోసం వలస చేర్యాల ప్రాంతానికి విద్యా పరంగా,వ్యాపార పరంగా మంచి అవకాశాలు ఉన్నప్పటికీ పరిశ్రమలు,ఉపాధి అవకాశాలు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయని యువత చెబుతున్నారు.ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత పెద్ద ఎత్తున హైదరాబాద్ హైదరాబాద్,వరంగల్ వరంగల్ వంటి నగరాలకు వలస వెళు_న్నారని పేర్కొంటున్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, చిన్న పరిశ్రమలు,ఐటీ సంబంధిత అవకాశాలు,ప్రభుత్వ ఉద్యోగ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే చేర్యాల ప్రాంత యువతకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.సరైన ప్రణాళికతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మేధావులు అంటున్నారు.ప్రభుత్వ కార్యాలయాల సమన్వయం లోపం ప్రభుత్వ కార్యాలయాల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని స్థానికులు చెబుతున్నారు

రెవెన్యూ,మున్సిపల్,విద్యుత్,సాగునీటి,పంచాయతీ రాజ్ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల ప్రజా సేవలు




ఆలస్యమవుతున్నాయని ఆరోపిస్తున్నారు.కొన్ని సమస్యలు ఒక శాఖ నుంచి మరో శాఖకు మారుతూనే ఉండి నెలల తరబడి పరిష్కారం కాకుండా పోతున్నాయని ప్రజలు అంటున్నారు.ముఖ్యంగా పట్టణ విస్తరణ,మౌలిక వసతుల కల్పన,ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో సమగ్ర ప్రణాళిక అవసరమని చెబుతున్నారు.ప్రజల ఆవేదన ఇదే..చేర్యాల ప్రాంతం రాజకీయంగా,పరిపాలనా పరంగా ఎక్కడికి చెందుతుందో ప్రజలకు కూడా అర్థం కాకుండా పోయింది.జిల్లా ఒకటి,అసెంబ్లీ మరోటి,పార్లమెంట్ ఇంకోటి కావడంతో మా సమస్యలకు పూర్తి బాధ్యత తీసుకునే నాయకత్వం కనిపించడం లేదు.ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులు హామీలు ఇస్తున్నారు కానీ అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి శాఖకు తిరిగినా ఫలితం కనిపించడం లేదు.చిన్న పనికీ నెలలు పడుతున్నాయి.అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజలే ఇబ్బందులు పడుతున్నారు.అని పలువురు వ్యాపారులు పేర్కొన్నారు.ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక అవసరం చేర్యాల ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా,అసెంబ్లీ,పార్లమెంట్,రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అలాగే చేర్యాల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు,డ్రైనేజీలు,మార్కెట్ యార్డులు,ప్రభుత్వ ఆసుపత్రులు,విద్యా సంస్థలు,పారిశ్రామిక వాడలు,యువత ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.చారిత్రకంగా,భౌగోళికంగా,వాణిజ్య పరంగా మంచి అవకాశాలు ఉన్న చేర్యాల ప్రాంతానికి సరైన ప్రణాళికతో అభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో రాష్ట్రంలోనే ఒక ప్రధాన కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని స్థానిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# పశువుల రవాణాకు సహకరించండి.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఖురేషిసంఘ నాయకులు



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 బక్రీద్ పర్వదిన పండుగ సందర్భంగా చట్టపరంగా అన్ని నిబంధనలకు లోబడి సంతలో మరియు గ్రామాల్లో కొనుగోలు చేసిన పశువులను రవాణా చేయడంలో పోలీసుల ద్వారా కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయని అట్టి ఆటంకాలను తొలగించాలని కోరుతూ ఈరోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఖురేషి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒక విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతలో కొనుగోలు చేసిన పశువులు వాహనంలో ఎన్ని ఉండాలో పోలీసులు స్పష్టంగా తెలియజేయాలని సమాచార లోపంతో సమస్యలు ఎదురవుతున్నాయని ఫలితంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని దీని నివారించుటకు పోలీసు సూపరింటెండెంట్ గారికి తగు సలహాలు సూచనలు ఇచ్చి పశువుల రవాణాను సజావుగా జరిగేటట్టు సహకరించాలని కోరగా అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి పోలీస్ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జమాయితుల్ ఖురేషి జిల్లా అధ్యక్షుడు శ్రీ రెహ్మాన్ ఖురేషి కార్పొరేటర్లు మొహమ్మద్ ఫయాజ్ ఫక్రుద్దీన్ ఖురేషి ఆల్ మే వా చైర్మన్ షేక్ ఫరూక్ హుస్సేన్ సంఘ నాయకులు ఖాజా పాషా ఖురేషి అహ్మద్ ఖురేషి ఫయుం ఖురేషి ఉస్మాన్ ఖురేషి హాజరుకురేసి అహ్మద్ ఖురేషీలతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో

## ఈత చెట్లు దగ్ధం: ఇది నాలుగోసారి!



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 రాయికల్ మండలంలోని ఇటిక్యాల శివారు ఈతవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.వనంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వేలాది ఈత చెట్లు కాలిబూడిదయ్యాయి.ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది నాలుగోసారి. ట్రాన్స్‌ఫార్మర్ శిథిలావస్థకు చేరిందని, దానిని మార్చాలని, మరమ్మతులు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని బాధిత గీతాకార్మికులు ఆవేదనతో వాపోయారు.మంటలు ఆర్పే ప్రయత్నంలో గీతాకార్మికుల పనిముట్లు కూడా పూర్తిగా దగ్ధమై వారు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఎండల తీవ్రతకు తోడు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తోడవడంతో గీతాకార్మికుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం గీతా కార్మికుల సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్, మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్ లు మాట్లాడుతూ....విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గీతాకర్మికులకు కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున తక్షణ పరిహారం అందించాలని,ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 48 గంటల్లో తొలగించాలని,ఈతవనాల వద్ద వేసవి ఫైర్ సేఫ్టీ చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక



ఇంద్ర ప్రభ రాయికల్ మే19 ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఖిల్లా గడ్డ అర్బన్ హెల్త్ సెంటర్లో 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఆరోగ్య పరీక్షల కిషోర బాలికల శిబిరం నిర్వహించారు. కో-ఆప్షన్ సభ్యులు టాస్లీమ్ సుల్తానా ముజీబుద్దీన్ పాల్గొన్నారు.నేటి నుండి ఈ నెల 23 వరకు నిర్వహించనున్నారని తెలిపారు ఈ శిబిరంలో1. రక్తహీనత (ూఅవఎఱు) పరీక్షలు2. మధుమేహం (ఱఋఎవ్వం) పరీక్షలు3. దీవీ× టెస్ట్4. మెన్స్ట్రువల్ హైజీన్ పై అవగాహన కార్యక్రమం తదితర వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు

# గోశాలలో....70 టన్నుల ఎండు గడ్డి భద్రపరిచే కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సేవాభావం

## గోమాత సేవ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉంది::ఆలయ ఈవో ఎల్. రమాదేవి



రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 19,ఇంద్రప్రభ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపురం గోశాలలో... సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రైతులు విరాళంగా అందించిన సుమారు 70 టన్నుల ఎండు గడ్డిని గోశాలలో భద్రపరిచే కార్యక్రమంలో... ఆలయ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో ఈఈ, ఏఈ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది మరియు కిందిస్థాయి ఉద్యోగులు ఉదయం 6 గంటల నుంచే పాల్గొని, గడ్డి కట్టలను గోశాలలో సక్రమంగా వేరు చేసి, నిల్వ చేశారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా, సేవాభావంతో పనిచేసిన సిబ్బందిని ఈవో శ్రీమతి రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.గోమాత సేవ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉందని, దేవస్థానం పరిధిలోని గోశాలలో పశువుల సంరక్షణకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఈవో తెలిపారు. భక్తులు, రైతులు అందిస్తున్న సహకారంతో గోశాల అభివృద్ధి మరింత బలోపేతం అవుతోందన్నారు. వేములవాడ దేవస్థానం కేవలం ఆధ్యాత్మిక సేవలకే పరిమితం కాకుండా గోసంరక్షణ, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆలయ అధికారులు తెలిపారు. తిప్పాపురం గోశాలలో... నిర్వహించిన ఈ శ్రమదానం కార్యక్రమం ఆలయ సేవా తత్వానికి నిదర్శనంగా నిలిచిందన్నారు.

# చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

## న్యాయవాది పంద్రం శంకర్.



ఆదిలాబాద్ - ఇంద్రప్రభ ప్రతినిధి :హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ మేడిగూడ ఇంకర్పల్లి గ్రామాలలో న్యాయవిజ్ఞాన సదస్సులను న్యాయ సేవా ధికార సంస్థ బోథ్ అధ్వర్యశీ లో నిర్వహించారు.ఈసందర్బంగా సదస్సు నిర్వాహకులు న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతు పుట్టిన ప్రతి ఒకరు చట్టాలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని, మోటార్ వాహనాలు,బాల్యవివాహాలు, లోక్ అదాలత్ లు, డ్రశీక్అండ్ డ్రైవ్,ఆన్లైన్ మోసాలు, తదితర చట్టాలపై అవగాహనాకల్పించారు.ఈ కార్యక్రమంలో పట్నాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పంద్రం సుగుణ, సా ర్మేడి ఆడేం భీంరావ్, వార్డు మెంబర్ సిడం రాంపలకు, మాజీ సర్పంచ్ గోపాల్ పటేల్, ఆడేం జూగాదిరావు, పురుషోత్తం,లీగల్ సర్వీసెస్ శ్రావంతి సంగీత, పలువురు మహిళలు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు

# బూరుగుపల్లిలో నిత్య "జనగణమన"

## - రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమానికి శ్రీకారం



గంగాధర, మే 18 (ఇంద్ర ప్రభ ) : దేశభక్తి భావనతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిత్య "జనగణమన" మరియు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ గీతం "జనగణమన" ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ దేశాభిమానం ప్రతి పౌరుడిలో పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్య చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు.ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించగలమని ఆయన తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇకపై ట్రాఫిక్ నియమాలను అందరు పాటించాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పులి కిషోర్ కుమార్



చెన్నూర్ ఇంద్రప్రభ మే 18 : చెన్నూర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పులి కిషోర్ కుమార్ ను బ్రాహ్మణ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారునిగర్వి విద్యావేత్త సామాజికవేత్త ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ముఖ్యంగా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు వారి ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా సహాయాన్ని అందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న పులి కిషోర్ కుమార్ ను సంఘ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ఆయన మిత్ర బృందం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# పి ఎచ్ డి పట్టాసాధించినతొలి తోటి గిరిజన యువకుడుకుడిమెత గణేష్ కుమార్.



ఆదిలాబాద్ -ఇంద్రప్రభ ప్రతినిధి :గిరిజన తెగలలో అత్యంత వెనుక బడిన తోటి సమాజానికి చెందిన కుడిమెత గణేష్ సమాజం నుంచి తొలి వ్యక్తిగా పిఎచ్ డి పట్టాసాధించి,చరిత్ర సృష్టించిన ఆదివాసీ యువకుడు పలువురి నుంచి అభినందనలు అందుకుంటున్నారు.తోటి సమాజంలో తొలి పీహెచ్.డి డాక్టర్ పీవీటీజీ (గాఋ+) తోటి సమాజానికి చెందిన ఆదివాసీ బిడ్డ కుద్మెత గణేష్ కుమార్ డాక్టరేట్ పట్టా సాధించారు.ఈయన సొంత గ్రామం ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని చిన్నహత్నూర్ గ్రామం. బజార్ హత్నూర్ మండలానికి చెందిన కుద్మెత గణేష్ కుమార్ తండ్రి కుద్మెత సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేసి పదవి విరమణ పొంది ప్రస్తుతం ఐటీడిఏ ఉన్న ప్రధాన కేంద్రం ఉన్న ఉట్నూర్లో నివాసంఉంటున్నారు.ఈయన కొడుకు కుడిమెతగణేష్ కుమార్ పాఠశాల విద్యతో పాటు ఇంటర్ విద్యను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని జవహర్ నవోదయ విద్యాలయం కాగజ్ నగర్ లో పూర్తి చేశారు.2015 సంవత్సరంలో తమిళనాడు లోని అన్నామలై యూనివర్సిటీ, చిదంబరం లో బిస్సీ అగ్రికల్చర్ విద్యను అభ్యసిశీచా రు.2018 విద్యా సంవత్సరం తమిళనాడులోని కోయంబత్తూరు లో గల తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎం ఎస్సి అగ్రికల్చర్ (ఎన్విరాన్ మెంటల్ సైన్స్ )చదువుపూర్తి చేశారు. ఇప్పుడు ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ , న్యూఢిల్లీ లో పీహెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. తోటి సమాజం నుంచి పీహెచ్.డి సాధించిన తొలి వ్యక్తిగా ఆయన చరిత్ర సృష్టించారని పలువురు మెచ్చుకుంటున్నారు.పల్లెటూరులో పుట్టి పెరిగి అంచలంచెలుగా విద్యా రంగంలో ఎదుగుతున్న ఈ ఆదివాసీ గిరిజన ఆణిముత్యం మునుముందు మంచి పదవులు పొంది తల్లీ తండ్రులకే కాకుండా, పుట్టిన ఊరుకు, మండలం, ఆదివాసీ జిల్లా అయినా ఆదిలాబాద్ కే వన్నె తెచ్చి పేరు ప్రతిష్టలను నిలబెట్టాలని పలువురు ఆశిస్తున్నారు.

Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,